# నినాదం

నిఖార్సైన జర్నలిజం

శుక్రవారం 19 జులై 2024

తెలంగాణ ప్రాంతీయం




### బెల్లంపల్లి నియోజకవర్గంలో

## కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ

**బెల్లంపల్లి జులై 18 (నినాదం న్యూస్):** మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలోని తహసిల్దార్ కార్యాలయంలో లబ్ధిదారులకు ప్రభుత్వం ద్వారా మంజూరైన షాదిముబారక్,కళ్యాణ లక్ష్మి చెక్కులను ఎమ్మెల్యే గడ్డం వినోద్ సంబంధిత లబ్ధిదారులకు గురువారం అందజేశారు.మండలం,పట్టణంలోని పలువురు కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ లబ్ధిదారులకు 95లక్షల11వేల20రూపాయల చెక్కులను పంపిణీ చేశారు.అదేవిధంగా 76జిఓ ద్వారా మంజూరైన 64మంది లబ్దిదారులకు ఇండ్ల పట్టాలు అందచేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు గత ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలలో భాగంగా 2లక్షల రూపాయల రైతు రుణమాఫీలో బాగంగా లక్ష రూపాయలులోపు రుణ మాఫిని మొదటి విడతగా ప్రభుత్వం రైతుల ఖాతాల్లోకి జమ చేస్తుందని ఆయన అన్నారు.ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రానున్న రోజులో బెల్లంపల్లి నియోజకవర్గాన్ని సంక్షేమం,అభివృద్ధి బాటలో మరింత ముందుకు తీసుకెళ్తానని అందుకు అందరి సహాయ సహకారాలు ఉండాలన్నారు.పేద,మధ్య తరగతి ప్రజలకు వైద్య ఆపత్కాలంలో ముఖ్యమంత్రి సహాయనిధి పథకం ఒక వరంలా మారిందని,ప్రజల ఆరోగ్యానికి తెలంగాణ ప్రభుత్వం ఎంతో భరోసా కల్పిస్తుందన్నారు.రేషన్ కార్డు లేకున్నా అర్హులైన వారికి ఆరోగ్యశ్రీ పథకం వర్తించేలా ముఖ్యమంత్రి ఆదేశాలు జారీ చేశారని తెలిపారు.ముఖ్యమంత్రి పేదల ఆరోగ్యాల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారని తెలిపారు.నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నమోదు చేసుకున్న వారికి ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఇంకా కొన్ని చెక్కులు రావాల్సి ఉందని,అవి అందరికి సకాలంలో అందేలా కృషి చేస్తానని తెలిపారు.అనంతరం అనారోగ్యంతో బాధపడుతు వివిధ ఆసుపత్రులలో చికిత్స పొందుతు నియోజకవర్గ వ్యాప్తంగా తమ వివరాలు నమోదు చేసుకున్న పలువురు లబ్దిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా మంజూరైన 42మంది కి 8లక్షల60వేల రూపాయల ఆర్థిక సహాయం చెక్కులను పంపిణీ చేశారు.

**తాండూరులో...**

మండల కేంద్రంలోని రాజీవ్ నగర్ ఏరియాలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న వన మహొత్సవ కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరై స్థానిక అధికారులు, ప్రజాప్రతినిధులతో కలిసి -మిగతా 2లో






## ఎవరికి వారే యమునాతీరే

**పెత్తనం వలస లీడర్లదా . . . కట్టర్ కార్యకర్తలదా**

**పార్టీ కార్యక్రమాల్లో ఎవరికివారిదే పెత్తనం**

**రుణమాఫీ సంబరాల్లో బయటపడ్డ విభేదాలు**

**కాంగ్రెస్‌లో సమన్వయకర్తల కరువు**

**నిజామాబాద్ ప్రతినిధి, జులై 18(నినాదం న్యూస్) :** నిజామాబాద్ కాంగ్రెస్ పరిస్థితి అందరూ ఉన్న అనాథలా మారింది. దశాబ్ద కాలంగా అధికారానికి దూరంగా ఉన్న కాంగ్రెస్ నాయకులు ఇప్పుడు అధికారం రావడంతోనే వలస వచ్చిన నాయకుల తీరుతో సతమతమౌతుంది. కాంగ్రెస్ పార్టీ అంటేనే అంతర్గత ప్రజాస్వామ్యానికి పెద్దపీటగా చెబుతారు. దశాబ్ద కాలంగా అధికారానికి దూరంగా ఉన్నప్పటికీ పార్టీని నమ్ముకుని ఉన్న నాయకులు , కట్టర్ కార్యకర్తలు కష్టనష్టాలకు ఓర్చి పార్టీ అభ్యర్థుల గెలుపుతో పాటు ప్రభుత్వ ఏర్పాటులో వారి పాత్ర విడదీయలేనిది. అయితే అంతవరకు బాగా ఉండగా ఈ యేడాది వెలువడిన అసెంబ్లీ ఎన్నికల ఫలితాలలో కాంగ్రెస్ పార్టీ తరపున ఎమ్మెల్యేలుగా ఇద్దరు గెలుపొందగా ముగ్గురు ఓటమి పాలైన విషయం తెల్సిందే. కాంగ్రెస్ పార్టీకి అసెంబ్లీ ఎన్నికలకు ముందు అనుకూల పవనాలు వీయడంతో ఆ పార్టీలోకి వలసలు మొదలయ్యాయి. ప్రధానంగా కాంగ్రెస్ నుంచి అధికార పార్టీలోకి మారినా ఒకప్పటి నాయకులే తిరిగి కాంగ్రెస్ గూటికి చేరారు. అప్పటి వరకు -మిగతా 2లో

### రుణ మాఫీ చేసిన సీఎం రేవంత్ రెడ్డి చిత్ర పటానికి

## పాలాభిషేకం చేసిన డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్ రెడ్డి

- తెలంగాణ రైతాంగానికి ఇచ్చిన మాట నెరవేర్చిన కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం
- రైతులకు స్వీట్లు పంచుతూ సీఎం నిర్ణయానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిన రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు మోతె శోభన్ రెడ్డి



**హైదరాబాద్ బ్యూరో నినాదం న్యూస్:** పార్లమెంట్ ఎన్నికల్లో తెలంగాణ యావత్ రైతాంగానికి ఇచ్చిన మాట నిలుపుకుంటూ, 2లక్షల రూపాయల రుణమాఫీ చేసిన సీఎం రేవంత్ రెడ్డి గారికి ప్రత్యేక కృతజ్ఞతలు వ్యక్తం చేస్తూ, సీఎం చిత్రపటానికి తార్నాక డివిజన్ లోని జీహెచ్ఎంసి డిప్యూటీ మేయర్ క్యాంపు కార్యాలయంలో రైతులతో కలిసి పాలాభిషేకం చేసిన డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్ రెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు మోతె శోభన్ రెడ్డి.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...ఆగష్టు 15లోపు రుణ మాఫీ చేస్తా అని పార్లమెంట్ ఎన్నికల్లో మాటిచ్చిన సీఎం రేవంత్ రెడ్డి ఈరోజు జూలై 18 నే ఇచ్చిన మాట నిలుపుకోవడం అనేది వారి పాలనా దక్షతను, రైతుల పట్ల ఉన్న ప్రేమను చాటుతుందన్నారు.రాష్ట్ర రైతాంగానికి ఒకే దఫానా ప్రతీ కుటుంబానికి 2లక్షల రూపాయలు రుణ మాఫిని చేసిన ఘనత సీఎం రేవంత్ రెడ్డిది, కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వానిదే అని పేర్కొన్నారు.

## PRC వెంటనే ప్రకటించాలి



**కాగజ్ నగర్ జులై 18 (నినాదం న్యూస్):** 2024 సంవత్సరపు పిఆర్టియు సభ్యత నమోదు కార్యక్రమంలో భాగంగా గురువారం కాగజ్ నగర్ మండలంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాలికలు మరియు బాలురు సర్ సిల్క్ పాఠశాలనందు సభ్యత నమోదు కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది .ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా అధ్యక్షులు శ్రీ ఏటుకూరి శ్రీనివాసరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షు ప్రధాన కార్యదర్శులు , ఎనగంటి బిక్షపతి పత్తిపాక శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యల గురించి మాట్లాడుతూ ఉద్యోగులకు పెండింగ్లో ఉన్న నాలుగు డీఏ లను వెంటనే విడుదల చేయాలని, జులై 2023 నుండి ఉద్యోగులకు రావలసిన పిఆర్సీని 50% ఫిట్మెంట్ తో వెంటనే ప్రకటించాలని, ప్రతి పాఠశాలలో స్వచ్ఛ కార్మికులను నియమించాలని, రాష్ట్రంలో ఉన్న మండల విద్యాధికారుల పోస్టులను వెంటనే పదోన్నతుల ద్వారా భర్తీ -మిగతా 2లో

# కాంగ్రెస్‌లో ఎవరికి వారే యమునా తీరే

**మొదటి పేజీ తరువాయి...** కాంగ్రెస్ పార్టీలో సీనియర్లుగా, కార్యకర్తలుగా మిగిలిన కట్టర్ నాయకులు ఒకవైపు, వలస నాయకులు మరో వైపు అన్న పరిస్థితి కాంగ్రెస్ లో దాపురించింది. దాని కారణంగానే అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ ఓటమి పాలైంది. పార్లమెంట్ ఎన్నికలు వచ్చే సరికి కాంగ్రెస్ పార్టీ పుంజుకుని రెండవ స్థానానికి ఎగబాకింది. అంతా బాగున్నప్పటికీ నిజామాబాద్ జిల్లాలోని బోధన్, నిజామాబాద్ అర్బన్ నియోజకవర్గాల్లో మాత్రమే కాంగ్రెస్ పార్టీకి మెజార్టీ రాగా మిగిలిన నియోజకవర్గాల్లో రెండవ స్థానానికి పరిమితమైంది. అయితే కాంగ్రెస్ ఎమ్మెల్యే ప్రాతినిధ్యం వహిస్తున్న నిజామాబాద్ రూరల్ నియోజకవర్గంలో బీజేపీ ఎంపీ అభ్యర్థికి 40 వేల మెజార్టీ రావడం ఆ పార్టీకి షాక్ ఇచ్చింది. ఆ షాక్ నుంచి తేరుకోకముందే పదవుల పందేరానికి పార్టీ తెర లేపింది. జిల్లాకు చెందిన నలుగురికి కార్పొరేషన్ పదవులు దక్కాయి. అంతా మంచిగా ఉందనే సమయంలో జిల్లాలో ద్వితీయ శ్రేణి నాయకత్వం, మార్కెట్ కమిటీలు, స్థానిక సంస్థలు, సొసైటీల మీద కన్నేశారు. ఇప్పటి నుంచే తమ ప్రభావాన్ని పెంచుకునేందుకు ప్రయత్నిస్తున్నారు. తాజాగా ప్రభుత్వం రైతులకు 2 లక్షల రుణమాఫీ కార్యక్రమాన్ని ఈ నెల 18న శ్రీకారం చుట్టిన విషయం తెల్సిందే. అందుకు సంబంధించిన సంక్షేమ ఫలాలు అందిన ప్రతీ రైతు కుటుంబానికి ప్రభుత్వం ఇస్తున్న రుణమాఫీ విషయాన్ని తెలియజేయాలని సీఎం రేవంత్ రెడ్డి కాంగ్రెస్ శ్రేణులకు పిలుపునిచ్చారు. అయితే ఆయా కార్యక్రమాలు రైతు వేదికల్లో, కాంగ్రెస్ పార్టీ కార్యాలయాల వద్ద జిల్లా కేంద్రాలు, నియోజకవర్గాలలో సీఎం చిత్రపటానికి పాలాభిషేక కార్యక్రమాలు నిర్వహించారు. అయితే అక్కడ నిర్వహించే ఈ కార్యక్రమంపై పెత్తనానికి కట్టర్ నాయకులు, కార్యకర్తలతో వలస వచ్చిన నాయకులు పోటీ పడ్డారు. కాంగ్రెస్ పార్టీ అంటేనే గ్రూపు రాజకీయాలకు పెట్టింది పేరు. కానీ కొత్తగా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత వలస వచ్చిన నాయకులు కూడా పెత్తనానికి వెంపర్లాడడం ఆ కార్యకర్తల్లోనూ గొడవలకు దారి తీస్తుంది. ప్రధానంగా గురువారం నిజామాబాద్ జిల్లా కాంగ్రెస్ ఆధ్వర్యంలో జరిగిన సీఎం ఫ్లెక్సీలకు పాలాభిషేకం కార్యక్రమాల్లోనే అవి రుజువయ్యాయి. కాంగ్రెస్ పార్టీ జిల్లా, నగర అధ్యక్షులు లేకుండా జరిగిన కార్యక్రమంలో పెత్తనం కోసం రెండు గ్రూపుల మధ్య పొసగలేదు. ఎందుకంటే అక్కడ క్యాడర్ ను కంట్రోల్ చేసే నాయకులు లేకపోవడంతో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఫోటోలకు ఫోజులు ఇచ్చేందుకు పోటీ పడ్డారు. ఇటీవల జరిగిన కార్పొరేషన్ పదవుల పందేరంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు మానాల మోహన్ రెడ్డికి కార్పొరేషన్ పదవి దక్కగా, నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కేశ వేణు తనకు పదవి కావాలని అధిష్టానం వద్ద చక్కర్లు కొడుతున్నారు. తాజాగా జిల్లా కాంగ్రెస్ కొత్త అధ్యక్షుడు నియామకం జరుగుతుందని ప్రచారం జరుగుతుంది. ఈ నేపథ్యంలో జిల్లా కాంగ్రెస్ లో సమన్వయకర్తలు కరువయ్యారు. క్యాడర్ ఒక వైపు, లీడర్లు మరోవైపు అన్న చందంగా పరిస్థితి నెలకొంది. ఇద్దరు ఎమ్మెల్యేల ప్రాపకం కోసం క్యాడర్ ప్రయత్నిస్తుండగా రెండు నియోజకవర్గాల్లో ఇంచార్జిల పెత్తనం కొనసాగుతుంది. అర్బన్ లో మాత్రం ఇద్దరు లీడర్ల నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ నలిగిపోతుంది. అక్కడ పార్టీని సమన్వయం చేసే వారే కరువై పార్టీ ప్రతిష్ట మసకబారుతుంది.

# PRC వెంటనే ప్రకటించాలి

**మొదటి పేజీ తరువాయి...**చేయాలని, 317 జీవో ద్వారా ఇతర జిల్లాలకు కేటాయించిన ఉపాధ్యాయులను వారి సొంత జిల్లాలకు కేటాయించాలని, మోడల్ స్కూల్ ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కారం చేయాలని , హెల్త్ కార్డులను మంజూరు చేయాలని, జిల్లాలోని ఖాళీగా ఉన్న ఉపాధ్యాయుల పోస్టుల్లో వెంటనే విద్యా వాలంటీర్లు నియమించాలని, పెండింగ్లో ఉన్న జిపిఎఫ్ సప్లమెంటరీ బిల్లలను వెంటనే విడుదల చేయాలని, సమగ్ర శిక్షలో లలో పని చేస్తున్న ఎస్ఓ, సిఆర్టి,నాన్ టీచింగ్ స్టాఫ్ కు ఎమ్మార్సీలలో పనిచేస్తున్న సిబ్బంది కి ఐటిడిఏ లో పనిచేస్తున్న సిఆర్టీ లకు వెంటనే %మీూ% మినిమం టైమ్ స్కేల్ వేంటనే ప్రకటించాలని, ఉద్యోగ ఉపాధ్యాయులకు 2004 నుంచి ప్రవేశపెట్టిన సిపిఎస్ విధానాన్ని రద్దు చేయాలని పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని, ప్రభుత్వ పాఠశాలలకు ఉచిత కరెంటు సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పిఆర్టియు-టిఎస్ రాష్ట్ర, జిల్లా, మండల నాయకులు పత్తిపాక శ్రావణ్ కుమార్ మండలం ప్రధాన కార్యదర్శి, మడవి హనుమంతు రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు,బైరి వరలక్ష్మి, రాష్ట్ర ఉపాధ్యక్షురాలు జాడి దేవాజీ, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు, మంజంపల్లి రమేష్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ,భువనగిరి శశికాంత్,నరులే ప్రకాష్, గణపురం సంపత్ కుమార్,రాష్ట్ర ఉపాధ్యక్షులు, తదితరులు పాల్గొన్నారు.

## రుణమాఫీ పై అన్నదాతల హర్షం



**వెల్గటూర్, జూలై18(నినాదం న్యూస్):**ఎన్నికల హామీల్లో భాగంగా రైతులకు రెండు లక్షల రుణమాఫీకి సంబంధించి కాంగ్రెస్ ప్రభుత్వం నిధులు విడుదల చేయడం పట్ల అన్నదాతలు హర్షం వ్యక్తం చేశారు.మొదటి విడతగా లక్ష రూపాయల లోపు రుణ గ్రహీతలకు ప్రభుత్వం నిధులు విడుదల చేయడంతో ఊరూరా రైతాంగమంతా సంబరాలు జరుపుకున్నారు.రైతు వేదికల్లో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,మంత్రులు నేరుగా రైతులు,సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో నిధుల విడుదల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో రైతుల గోస తీర్చిందని,కాంగ్రెస్ ప్రభుత్వానికి రైతులు కృతజ్ఞతలు తెలిపారు.రుణమాఫీ నిధుల విడుదల కార్యక్రమాన్ని పురస్కరించుకుని ధర్మపురి శాసనసభ్యులు అడ్లూరి లక్ష్మణ్ మండల కేంద్రంలోని రైతు వేదికలో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ కార్యక్రమంలో రైతులతో కలిసి పాల్గొన్నారు. ఏక కాలంలో రెండు లక్షల రుణ మాఫీ కాంగ్రెస్ ప్రభుత్వం తోనే సాధ్యమని,దేశమే ఆశ్చర్య పోయేలా తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమ పథకాలు అమలు చేస్తోందన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ప్రభుత్వమని,సంక్షేమ ఫలాలను పేదలకు అందించడమే లక్ష్యమని అన్నారు.ఆగస్టు 15 లోపు మూడు విడతల్లో రెండు లక్షల రుణ మాఫీకి అవసరమైన అన్ని చర్యలు కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకుంటుందని లక్ష్మణ్ కుమార్ స్పష్టం చేశారు.గత తెరాస పాలనలో ప్రజలు అష్ట కష్టాలు పడ్డారని,గత ఎన్నికల్లో ప్రజలు తగిన గుణపాఠం చెప్పారని విమర్శించారు కార్యక్రమంలో రైతులు,అధికారులు,నాయకులు పాల్గొన్నారు.

ప్రభుత్వానికి రుణపడి ఉంటాం.. బుర్ర చిలుకలయ్య,రైతు

రుణమాఫీ నిధుల విడుదలతో రైతుల రుణ కష్టాలు తీరాయని అన్నారు.నేను బ్యాంక్ నుండి తీసుకున్న యాభై వేల రూపాయల రుణం మొదటి విడుత లోనే మాఫీ అయినట్టు రైతు చిలుకలయ్య ఆనందం వ్యక్తం చేశారు.ఏక కాలంలోనే రుణ మాఫీ ప్రక్రియ పట్ల అన్నదాతలు హర్షం వ్యక్తం చేస్తూ.. సంబరాలు జరుపుకుంటున్నారు.

## ఘనంగా 22వ అమరుల ఆవిర్భావ దినోత్సవం



**అల్వాల్, జూలై 18 (నినాదం న్యూస్)**

అమరుల బంధుమిత్రుల సంఘం ఆధ్వర్యంలో 22వ ఆవిర్భావ దినం దర్భంగా అమరులను స్మరించుకుంటూ సుభాష్ నగర్ స్థూపం దగ్గర ఎర్రజెండను ఆవిష్కరించారు. స్థూపం దగ్గర బూటకపు ఎన్కౌంటర్లో మృతి చెందిన అమరులకు పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పద్మ కుమారి, అంజమ్మ, సత్య, శాంత, భవాని ఉష, పెద్ద ఎత్తున పాల్గొన్నారు .ప్రజా కళామండలి అరుణోదయ వారు విప్లవ గీతాల తో తమ బిడ్డల్ని సహచరులని తోబుట్టువులని రక్తసంబంధం ఉన్నవారిని కోల్పోయిన అమరుల కుటుంబ సభ్యులు గుండెలవేసేలా కన్నీరు పెట్టారు

## లక్ష్యానికి దూరంగా పల్లె దవాఖాన వైద్యం

**భీమదేవరపల్లి జూలై 18 (నినాదం న్యూస్)**

గ్రామీణ ప్రాంత ప్రజలకు సత్వర వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం పల్లె దవాఖానాలకు శ్రీకారం చుట్టింది. పల్లెల్లో అన్ని రకాల వైద్య సేవలు అందుబాటులోకి తీసుకురావాలనేది వీటి లక్ష్యం కాగా ప్రస్తుతం లక్ష్యం చేరేలా కనిపించడం లేదు. హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం మాణిక్యపూర్ గ్రామంలో నిర్మించిన పల్లె దవాఖాన వైద్య సిబ్బంది లేకపోవడంతో వెలవెలబోతుంది.వంగర ఉన్నతశ్రేణి ప్రభుత్వ ఆసుపత్రి పరిధిలో ఏర్పాటుచేసిన ఈ పల్లె దవాఖాన లో వైద్య సిబ్బంది లేకపోవడంతో వైద్య సేవలు అందడం లేదు. దీంతో లక్షలు పెట్టి కట్టిన పల్లె దావఖానాను కేవలం ఏఎన్ఎం, ఆశా కార్యకర్తలతోనే నడిపిస్తున్నారు. ప్రస్తుతం సీజనల్ వ్యాధులు ఎక్కువగా వచ్చే ప్రమాదం ఉండడంతో జిల్లా వైద్యాధికారులు పల్లె దవాఖానాలో వైద్యున్ని నియమించి, సత్వర వైద్య సేవలు అందేలా చూడాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## దొంగల బీభత్సం
# ఒకే రోజు రెండు ఇళ్లలో చోరీ



**గరిడేపల్లి జూలై 18(నినాదం):**

సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండల కేంద్రంలో పోలీస్ స్టేషన్ కు సమీపంలో రెండు ఇళ్లలో బుధవారం రాత్రి దొంగలు బీభత్సం సృష్టించారు. ఒకే రోజు వేరు వేరు ప్రాంతాల్లో ఉన్న రెండు ఇళ్లలో చొరబడిన దొంగలు రూ.2.10 లక్షల నగదు,5 తులాల బంగారం చోరీ చేశారు.తాళాలు వేసిన ఇళ్లను గుర్తించి వాటిని టార్గెట్ చేసి దొంగతనాలకు పాల్పడ్డారు. స్థానిక ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం గరిడేపల్లి కి చెందిన యనమదల రామచంద్ర రాజు గత పదేళ్లుగా తన కూతురు బెంగళూరులో ఉండటంతో తన ఇంటికి తాళం వేసుకుని అక్కడికి వెళ్ళాడు.బుధవారం తిరిగి వచ్చిన ఆయన ఇంటి తలుపు తాళం పగులగొట్టి ఉండటాన్ని గుర్తించారు. బీరువాలో ఉన్న రూ.2.10 లక్షల నగదును దొంగిలించినట్లు తెలిపారు. అలాగే మండలం లో గడ్డి పల్లి స్కూల్ లో రికార్డు అసిస్టెంట్ గా కోదాడకు చెందిన ఖాజా మొయినుద్దీన్ పనిచేస్తున్నారు. మండలంలో ఓ ఇంట్లో కిరాయికి తీసుకొని కుటుంబ సభ్యులతో కలిసి ఉంటున్నాడు బుధవారం మొహరం పండుగ కావడంతో తన సొంత ఊరైన కోదాడకు కుటుంబ సభ్యులతో వెళ్లారు.ఇంటికి తాళం ఉండటాన్ని గుర్తించిన దొంగలు ఇంట్లో చొరబడి బీరువా తాళం పగులగొట్టి అందులో ఐదు తులాల బంగారాన్ని దొంగలించారు. సంఘటన స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు స్థానిక ఎస్సై ఈటె సైదులు తెలిపారు.

## బెల్లంపల్లి నియోజకవర్గంలో
# కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ

**మొదటి పేజీ తరువాయి....**మొక్కలు నాటారు.అనంతరం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో 33మంది లబ్దిదారులకు 33లక్షల 3వేల 828 రూపాయల విలువ గల కల్యాణలక్ష్మి,షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ చేశారు.అదేవిధంగా తాండూరు మండల పరిధిలో ముఖ్యమంత్రి సహాయ నిధి పథకానికి దరఖాస్తు చేసుకున్న15మంది లబ్ధిదారులకు చెక్కులు అందజేసారు.ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి మున్సిపల్ చైర్మన్ జక్కుల శ్వేత,ఆర్ డి ఓ హరికృష్ణ,ఎసిపి రవికుమార్,తాహసిల్దార్ లు ప్రసాద్,ఇబ్రహీం,డిప్యూటి తహసిల్దార్ వి వి ఆర్ కె డి ప్రసాద్,సిఐలు అఫ్జలుద్దిన్,దేవయ్య కుమారస్వామి, ఎస్ఐలు నరేష్,రమేష్,కిరణ్ కుమార్,కౌన్సిలర్ లు,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సింగతి సత్యనారాయణ,మహ్మద్ ఈసా,నాయకులు సూరిబాబు, కారుకూరి రాంచందర్,నెలికంటి శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయంలో పురుగుమందుల
# మితిమీరిన వినియోగాన్ని తగ్గించాలి

**కోదాడ,జూలై 17(నినాదం న్యూస్) :** వ్యవసాయంలో రైతులు రసాయనక ఎరువులు, పురుగుమందుల మితిమీరిన వినియోగాన్ని తగ్గించాలని భారత ప్రభుత్వ రంగ సంస్థ ది ఫెర్టిలైజర్స్ అండ్ కెమికల్స్ ట్రవన్కోర్ అసిస్టెంట్ మేనేజర్ శ్రీకర్ తెలిపారు. గురువారం స్థానిక రేడియో గురువు 90.4 ఎఫ్ఎం రైతన్న కార్యక్రమం ద్వారా భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో ఆమోదం పొందిన పీఎం ప్రనామ్ పథకం గురించి రైతులకు వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పీఎం ప్రనామ్ పథకం ద్వారా భూమాతను సొంత తల్లిలా చూసుకోవడం, భూమిని ఆరోగ్యంగా ఉంచడం, తద్వారా భూమాత యొక్క పోషణ, మెరుగుదల, పునరుద్ధరణ కోసం ఈ పథకాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. రైతులు వ్యవసాయంలో రసాయనిక ఎరువులు, పురుగు మందుల మితిమీరిన వినియోగాన్ని తగ్గించాలన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం



**మహేశ్వరం, జులై 18 (నినాదం న్యూస్):** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ చేసిన సీఎం రేవంత్ రెడ్డి ఫ్లెక్సీ చిత్రపటానికి నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ, సీనియర్ నాయకులు బాలాజీ సింగ్ ఠాకూర్, మాజీ జెడ్పిటిసి వెంకట్ గౌడ్, బలరాం గౌడ్ విజేందర్ గౌడ్ యూత్ కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ అధ్యక్షులు కేతావత్ రవికుమార్ నాయక్ ఆధ్వర్యంలో గురువారం చారకొండ మండలం అగ్రహారం తండా లో పాలాభిషేకం నిర్వహించారు. రుణమాఫీ చేయడంతో కాంగ్రెస్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. అడగగానే రుణమాఫీ చేసిన సీఎం రేవంత్ రెడ్డి కు చిత్రపటాలకు పాలభిషేకం నిర్వహించి కృతజ్ఞతలు తెలిపారు. నూతన మండల అభి వృద్ధి కోసం పాటుపడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని తమ కంఠంలో ప్రాణం ఉన్నంతవరకు వదులుకునే ప్రసక్తే లేదని తేల్చి చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి భీముడు నాయక్, మాజీ సర్పంచ్ విజేందర్ గౌడ్, గురువయ్య గౌడ్, గణేష్ గౌడ్, వెంకట్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రామావత్ రూప్ సింగ్ నాయక్, స్థానిక నాయకులు కార్యకర్తలు పెద్దలు అభిమానులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మొక్కల సంరక్షణ అందరి బాధ్యత



**మహేశ్వరం, జులై 18 (నినాదం న్యూస్):** పర్యావరణాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని ఎక్సైజ్ సిఐ బద్యానాథ్ చౌహాన్ అన్నారు. గురువారం కల్వకుర్తి నియోజకవర్గం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మక చేపట్టిన వన మహోత్సవంలో భాగంగా ఎక్సైజ్ సర్కిల్ పరిధిలో 20 వేల ఈత, తాటి ఖర్జూరం మొక్కలను నాటాలని లక్ష్యం పెట్టుకున్నా, బదనాపూర్ గ్రామం లో కృష్ణ గౌడ్, శివకుమార్ గౌడ్ పొలాల్లో 1000 ఈత చెట్లను నాటారు. తలకొండపల్లి సొసైటీ సభ్యుల ఎక్సైజ్ స్టేషన్ ఆధ్వర్యంలో అందరూ భాగస్వామ్యాలుగా చేపట్టిన కార్యక్ర మానికి సిఐ ముఖ్యఅతిథిగా విచ్చేసి మొక్కలు నాటాలన్నారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ.. ప్రతిఒక్కరు బాధ్యతా యుతంగా మొక్కలు నాటి సంరక్షించాలన్నారు. అందరి సహకారంతోనే చెట్లు నాటి విజయవంతం అవుతుందని పేర్కొన్నారు. మొక్కలు నాటడమే కాకుండా.. బాధ్యతగా వాటిని సంరక్షించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై అరుణ్ కుమార్, హెడ్ కానిస్టేబుల్ శంకర్, బాబు, లోయ, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి విద్యార్థి

# గురువు బాటలో నడవాలి




**చేవెళ్ల జులై 18 (నినాదం న్యూస్ ):-** ప్రతి విద్యార్థి గురువు నేర్పిన పాటలను నేర్చు కుని ఆయన బాటలో నడవాలని పి ఏ సి ఎస్ చైర్మన్ భువన ప్రతాపరెడ్డి పేర్కొన్నారు. చేవెళ్ల మండలంలోని ముడిమ్యాల ప్రాథమిక పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు బదిలీపై వేరే పాఠశాలకు వెళ్ళనున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు గ్రామ ప్రజాప్రతినిధులు, తల్లిదండ్రులు ఘనంగా వీడ్కోలు పలికారు. అనంతరం వారు మాట్లాడుతూ పేద విద్యార్థులకు విద్యను అందించడం సేవగా మరియు బాధ్యతగా భావించి ఉపాధ్యాయులను గౌరవించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. విద్యార్థులకు దిశ నిర్దేశం చేసే గురువులను గౌరవించుకోవాలన్నారు. ప్రతి విద్యార్థి గురువు చూపిన బాటలో నడిచి ఉన్నత శిఖరాలను అవరోధించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పడాల ప్రభాకర్, ఎంపీటీసీ శ్రీనివాస్ గౌడ్, పిఎసిఎస్ డైరెక్టర్ రాములు, ఖాజా మొయినుద్దీన్, మైనార్టీ నాయకులు ఎండి వాజిద్, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రంగారెడ్డి జిల్లా కోశాధికారి ఎంజాల వినోద్, వంగ శ్రీధర్ రెడ్డి, మహేందర్, బీరప్ప, శేరి రాజు, అరిఫ్ మియ, జూకంటి క్రిష్ణ,మలగని జంగయ్య, ఎర్రవల్లి యాదయ్య ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణలో పల్లవి మోడల్ పాఠశాల



**మహేశ్వరం, జులై 18( నినాదం న్యూస్):** పచ్చదనం పెంచడమే లక్ష్యంగా పల్లవి మోడల్ పాఠశాల విద్యార్థుల సిబ్బంది తోనే సాధ్యమని రంగారెడ్డి జిల్లా హైదరాబాద్ ఆల్వాల్ సీనియర్ ప్రిన్సిపాల్ సునీల్ నాగి అన్నారు, గురువారం సిబ్బందిలో పర్యావరణ స్పృహను ప్రోత్సహించడంలో ఎల్లప్పుడూ ముందుంటుంది. తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన వనమహోత్సవం, పట్టణ, గ్రామీణ ప్రాంతాలలో పచ్చదనాన్ని పెంచడమే లక్ష్యంగా పెట్టుకుంది స్కూల్ యాజమాన్యం. పల్లవి మోడల్ స్కూల్ తన క్యాంపస్, పరిసర ప్రాంతాలలో సీనియర్ ప్రిన్సిపాల్ శ సునీర్ నాగి, జూనియర్ ప్రిన్సిపాల్ శ్రీమతి విద్యా రావు, వైస్ ప్రిన్సిపాల్ సుసాన్ జాన్ పర్యవేక్షణలో గణనీయమైన సంఖ్యలో మొక్కలు నాటి నీరు పోశారు. సీనియర్ ప్రధానోపాధ్యాయురాలు షిరిన్ మాధురి, జూనియర్ హెడ్ మిస్ట్రెస్ శ్రీమతి రీనా సజన్, ప్రీ-ప్రైమరీ ఇంచార్జి శ్రీమతి మనీందర్ కౌర్‌తో పాటు పాఠశాల ప్రతిష్టాత్మక విద్యార్థి బృందంతో ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గ్రీన్ పీస్ ఎన్విరాన్‌మెంట్, వాటర్ హార్వెస్టింగ్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు, అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్ హాజరై ప్రారంభించారు. పాఠశాల మైదానాన్ని సుందరంగా తీర్చిదిద్దడమే కాకుండా విద్యార్థిలోకంలో పర్యావరణ బాధ్యత భావనను నింపుతున్నారు. విద్యార్థులు జీవవైవిధ్యం యొక్క ప్రాముఖ్యత, పరిరక్షణ వ్యూహాలు, వాతావరణ మార్పులను తగ్గించడంలో చెట్ల పాత్రను తెలిపారు. వర్క్‌షాప్‌లు, సెమినార్‌లు, ప్రాక్టికల్ యాక్టివిటీల ద్వారా విద్యార్థులు పర్యావరణానికి నిర్వాహకులుగా మారడానికి యాజమాన్యం ప్రోత్సహిస్తోంది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... క్యాంపస్ పరిధిలోని పచ్చని ప్రదేశాలను విస్తరించడం, వ్యర్థాలను తగ్గించే వ్యూహాలను అమలు చేయడం, పాఠ్యాంశాల్లో పర్యావరణ విద్యను మరింత సమగ్ర పరచడం వంటి ప్రణాళికలు రూపొందిస్తున్నారు. వన మహోత్సవం రాబోయే తరాలకు గుర్తింపు అని విద్యార్థులకు తెలిపారు. వనమహోత్సవం పట్ల పాఠశాల యొక్క నిబద్ధత స్థిరమైన భవిష్యత్తును సృష్టించేందుకు అంకిత భావాన్ని విద్యార్థులు పెంపుదించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఉపాధ్యాయుల సిబ్బంది పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్పోర్ట్స్ చైర్మన్ శివసేన రెడ్డికి అభినందనలు



**మహేశ్వరం, జులై 18 (నినాదం న్యూస్):** రంగారెడ్డి జిల్లా కబడ్డీ చైర్మన్ తుమ్మలూరు మాజీ సర్పంచ్ మద్ది కర్ణాకర్ రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర స్పోర్ట్స్ చైర్మన్ గా ఎన్నికైన సందర్భంగా శివసేన రెడ్డి కు మర్యాదపూర్వకంగా కలిసి ఆయనకు ప్రత్యేక అభినందనలు తెలుపుతూ, పూలమాలలు వేసి, మిఠాయిలు తినిపిస్తూ శాలువాతో ఘనంగా సత్కరిస్తూ ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన నాయకులకు పెద్దలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎల్బీనగర్ చంపాపేట్ డివిజన్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు గోపాల్ ముదిరాజ్, మద్ది చైతన్య రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, స్థానిక నాయకులు కార్యకర్తలు పెద్దలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఆలయ నిర్మాణానికి సహకారం

**మహేశ్వరం, జులై 18 (నినాదం న్యూస్):** కల్వకుర్తి నియోజకవర్గంలోని తర్నికల్ గ్రామంలో నూతనంగా నిర్మించనున్న ఆలయానికి మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ శ్రీ ఉప్పల వెంకటేష్ అన్న సహకారంతో ఆలయానికి 50 బ్యాగుల సిమెంటును అందించారు. ఈ కార్యక్రమంలో ఉప్పల వెంకటేష్ అన్న బృందం, బిఆర్ఎస్వి కల్వకుర్తి అధ్యక్షుడు దారమోని గణేష్, పార్టీ నాయకులు తాళ్ల సురేష్ గౌడ్ ,మాజీ కోఆప్షన్ సభ్యుడు రుక్మొద్దిన్, దేవయ్య, వెంకటయ్య, శేఖర్, మాణిక్య రావు పాల్గొన్నారు.

# అర్హులైన రైతులందరికీ రుణమాఫీ



**కొల్చారం, జులై 18 (నినాదంన్యూస్):** మెదక్ జిల్లా మండల కేంద్రమైన కొల్చారంలో గురువారం మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రైతు రుణమాఫీ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ మండల అధ్యక్షుడు నాగుల గారి మల్లేశం గౌడ్, రాష్ట్ర నాయకులు సోమన్న గారి రవీందర్ గౌడ్ ల ఆధ్వర్యంలో కుల్చారం బస్టాండ్ వద్ద మెదక్ హైదరాబాద్ ప్రధాన రహదారిపై సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసి హర్షం వ్యక్తం చేశారు. టపాసులు కాల్చి, ఒకరికొకరు స్వీట్లు తినిపించుకుని నినాదాలు చేశారు. అనంతరం మల్లేశం గౌడ్ మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి వరంగల్ సభలో ఇచ్చిన మాట ప్రకారం గురువారం రైతు రుణమామకి నిధులు విడుదల చేశారన్నారు. మొదటి విడతలో లక్ష లోపు, రెండవ విడతలో లక్షన్నర, మూడవ విడుతలో రెండు లక్షలు చొప్పున ఆగస్టు 15 వరకు పూర్తి రుణమాఫీ చేస్తారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మీద దుమ్మెత్తి పోయడమే పనిగా పెట్టుకున్న కొందరు టిఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ ప్రభుత్వం విడుదల చేసిన రుణమాఫీ మార్గదర్శకాలలో తప్పులు వెతుకుతూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారన్నారు. ప్రజలు సమయమనం పాటించాలని అర్హులైన అందరికీ రుణమాఫీ వర్తిస్తుందన్నారు. రవీందర్ రెడ్డి మాట్లాడుతూ భారతదేశంలోనే ఇంత పెద్ద మొత్తంలో రుణమాఫీ చేసిన ఘనత నేడు తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కిందన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారంటీలను తూచా తప్పకుండా నెరవేరుస్తూ ముందుకు అడుగులు వేస్తుంది అన్నారు. వచ్చే స్థానిక ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ సత్తా చాటుతూ సర్పంచులు, ఎంపీటీసీలు, జడ్పిటిసి స్థానాలను గెలుపొందాలన్నారు. దేవన్నగారు శేఖర్ మాట్లాడుతూ తొమ్మిదేళ్ల బిఆర్ఎస్ పాలనలో కనీసం ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వని వారు ఇప్పుడు మాట్లాడడం తగదని, చౌకబారు మాటలు మానుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి రాష్ట్ర నాయకులు రవీందర్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దేవన్న గారి శేఖర్, మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు ముత్యం గారి గోవర్ధన్, మండల ప్రధాన కార్యదర్శి గంగసాని మహేశ్వర్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ ట్రెజరర్ చందాపురం మధుసూదన్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ కార్యదర్శి మారిల్లి అనిల్, కాంగ్రెస్ నాయకులు శ్రీనివాస్ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, పిసిఎస్ చైర్మన్ నాగయ్య, మాజీ సర్పంచులు వెంకట్ గౌడ్ (గజిని), మన్నె శ్రీనివాస్, నాగరాణి నర్సింలు, మాజీ ఎంపీటీసీ నారాయణ, కాంగ్రెస్ నాయకులు దర్జీ రాజు, ఆళ్లగడ్డ నరసింహులు, సత్యనారాయణ, తుక్కాపూర్ రాములు, పీఎస్ పల్లి సత్యనారాయణ, ఇతర కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# ఎన్నికల హామీని నెరవేర్చుతూ రైతు రుణమాఫీ ప్రారంభించిన ముఖ్యమంత్రి

**-కుత్బుల్లాపూర్, నియోజకవర్గంలో సంబరాలు జరుపుకుంటున్న కాంగ్రెస్ శ్రేణులు**

**-రాహుల్ గాంధీ రేవంత్ రెడ్డి భట్టి విక్రమార్క ఇతర మంత్రుల చిత్రపటాలకు పాలాభిషేకం చేసిన కొలను హనుమంత రెడ్డి.**



**కుత్బుల్లాపూర్, జులై 18 (నినాదం న్యూస్):** కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీల్లో భాగంగా గురువారం రైతు రుణ మాఫీ పథకాన్ని ప్రారంభించడంతో కుత్బుల్లాపూర్ నియోజకవర్గం లో కాంగ్రెస్ శ్రేణులు అంబరాన్నంటిన సంబరాలు జరుపుకున్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ లో ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ, సీఎం రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు బట్టి విక్రమార్క చిత్రపటానికి కొలను హనుమంత రెడ్డి ఆధ్వర్యంలో పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు ఏకకాలంలో జులై 18 బుధవారం లక్ష రూపాయల వరకు రైతులకు రుణమాఫీ చేయడం ప్రజలలో ప్రభుత్వంపై నమ్మకం రెట్టింపు అయిందన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల హామీల్లో భాగంగా రైతులకు రెండు లక్షల వరకు ఏకకాలంలో రుణమాఫీ చేస్తామని హామీ ఇవ్వడం రేవంత్ రెడ్డి, మంత్రిమండలి క్యాబినెట్ మీటింగ్ లో బిల్లుకు ఆమోదం తెలిపి 31వేల కోట్లు కేటాయించి 40 లక్షల రైతులకు లబ్ధి పొందే విధంగా రుణమాఫీ చేయడం జరిగింది. వచ్చే నెల ఆగస్టు 15 వరకు రెండు లక్షలు ఏకకాలంలో రైతులకు రుణమాఫీ చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. కుత్బుల్లాపూర్ నియోజక వర్గ ఇంచార్జి హన్మంత్ రెడ్డి ఆదేశాల మేరకు జిహెచ్ఎంసి పరిధిలోని ఎనిమిది డివిజన్లలో , కార్పొరేషన్లాల్లో , మున్సిపాలిటిలల్లో అధ్యక్షులు, కార్యకర్తలు ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ, సీఎం రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు బట్టి విక్రమార్క చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి , ఏ -బ్లాక్ అధ్యక్షులు బండి శ్రీనివాస్ గౌడ్, బి -బ్లాక్ అధ్యక్షులు బొంగునూరి శ్రీనివాస్ రెడ్డి, డీసీసీ ఉపాధ్యక్షులు దమ్మని శ్రవణ్ కుమార్, సీనియర్ నాయకులు డాక్టర్.అవిజె జేమ్స్, సిద్దనోళ్ల సంజీవ్ రెడ్డి , డివిజన్ అధ్యక్షులు ఎండీ లాయక్, వన్నీరు గణేష్, పెరికె శివ, పండరి రావు, సంతోష్ ముదిరాజ్, పల వెంకటేష్, సోమన్నగారి శ్రీధర్ రెడ్డి, జాకీర్, రాధాకృష్ణ, బేకు శ్రీనివాస్, అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి, కొంపల్లి అధ్యక్షులు బైరి ప్రశాంత్ గౌడ్, దుండిగల్ అధ్యక్షులు నవీన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# రామన్నగూడ అభివృద్ధికి తనవంతు సహకారం

**-గ్రామ యువకుడు పెద్దోళ్ల ప్రభాకర్.**



**చేవెళ్ల, జూలై 18 (నినాదం న్యూస్):** గ్రామాభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములై ముందుకు సాగాలని రామన్నగూడ గ్రామానికి చెందిన యువకుడు పెదొళ్ల దయాకర్ అన్నారు. శుక్రవారం చేవెళ్ల మండల పరిధిలోని రామన్నగూడ గ్రామానికి పెద్దొళ్ల దయాకర్ తన వంతు సహాయంగా వీధి దీపాలు అందించి, గ్రామ పంచాయతీ కార్మికుల జీతాలను చెల్లించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పార్టీలు, రాజకీయాలకు అతీతంగా గ్రామంలో అభివృద్ధి జరుగాలన్న సంకల్పంతో ముందుకు సాగుతున్నామని, గ్రామానికి తన సహకారం ఎల్లప్పుడూ ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు, రామన్నగూడ మాజీ సర్పంచ్ పెద్దొళ్ల ప్రభాకర్, మాజీ ఉప సర్పంచ్ పెద్దొళ్ల సుదర్శన్, గ్రామస్తులు, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల ఆలోచనశక్తిని వెలికి తీసి ప్రోత్సాహం అందించడమే బి పిఎస్ లక్ష్యం

**-పిఎస్ ఒలింపియాడ్ పాఠశాలలో ఆర్ట్ అండ్ క్రాఫ్ట్ ప్రారంభించిన కోటిరెడ్డి**



**కుత్బుల్లాపూర్, జూలై 18 (నినాదం న్యూస్):** విద్యార్థులలో దాగివున్న ఆలోచన శక్తిని వెలికి తీసి వారికి ఇష్టమైన రంగాల్లో రాణించే విధంగా ప్రత్యేక శిక్షణ ఇచ్చి తీర్చిదిద్దుటకు కావలసిన ప్రోత్సాహం అందించడమే బిపిఎస్ విద్యాసంస్థ లక్ష్యమని టివిఆర్ విద్యాసంస్థల చైర్మన్ టీ కోటిరెడ్డి తెలిపారు. గురువారం చింతల్ వెంకటేశ్వర నగర్ లోని బి పి ఎస్ ఒలింపియాడ్ పాఠశాలలో పాఠశాల ఛైర్మన్ టి వి ఆర్ కోటిరెడ్డి ఆధ్వర్యంలో ఆర్ట్ అండ్ క్రాఫ్ట్ రూమ్ ను ప్రారంభించారు. ఇందులో భాగంగా ఆర్ట్ అండ్ క్రాఫ్ట్ ఉపాధ్యాయిని ఉమా మహేశ్వరి విద్యార్థులతో మందార పుష్పం 3డి చిత్రలేఖనం చేయించి అవగాహన కల్పించారు.

## అంగన్వాడీల రిటైర్మెంట్ బెనిఫిట్స్ జీవోను విడుదల చేయాలి

**-సిఐటియు మండల కన్వీనర్ కీలు కానీ లక్ష్మణ్.**

**కుత్బుల్లాపూర్, జూలై 18 (నినాదం న్యూస్) :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీల రిటైర్మెంట్ బెనిఫిట్స్ జీవోను వెంటనే విడుదల చేయాలని, జీవో నెంబర్ 10ని ఉపసంహరించుకొని ఈఎస్ఐ పిఎఫ్ వీఆర్ఎస్ సౌకర్యం కల్పించాలని సిఐటియు మండల కమిటీ సమావేశంలో మండల కన్వీనర్ కీలకని లక్ష్మణ్ ప్రభుత్వాన్ని కోరారు. శుక్రవారం నిర్వహించు తలపెట్టిన చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. గురువారం ఉదయం షాపూర్ నగర్ సిఐటియు కార్యాలయంలో ఏర్పాటుచేసిన సమావేశంలో కీలుకాని లక్ష్మణ్ మాట్లాడుతూ అంగన్వాడీ టీచర్స్, హెల్పర్స్ కు ఏళ్ల తరబడి పనిచేసిన అత్యంత తక్కువ వేతనాలు చెల్లిస్తూ 65 సంవత్సరాలు పైబడిన అంగన్వాడి టీచర్లను, ఆయాలను ఉత్త చేతులతో రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఏమి చెల్లించకుండా 2024 జులై 24 తర్వాత ఇంటికి పంపించే నిర్ణయాన్ని రాష్ట్రప్రభుత్వం తక్షణమే ఉపసంహరించుకోవాలి. టీచర్లకు, ఆయాలకు రిటైర్మెంట్ బెనిఫిట్స్ అందజేయాలని, ఆసరా పెన్షన్లు కాకుండా అంగన్వాడీ టీచర్లకు, ఆయాలకు పెన్షన్స్ సౌకర్యం కల్పించాలనీ డిమాండ్ చేశారు.తెలంగాణ రాష్ట్రంలో 65 సంవత్సరాలు పూర్తయిన అంగన్వాడీ టీచర్స్, హెల్పర్స్ సుమారు 10 వేల మంది పనిచేస్తున్నారు. అంగన్వాడీ ఉద్యోగుల సమస్యలతో పాటు రిటైర్మెంట్ బెనిఫిట్స్ పెంచాలని జీవో నెంబర్ 10ని ఉపసంహరించుకోవాలనీ 2023 సెప్టెంబర్ 11 నుండి అక్టోబర్ 4 వరకు రాష్ట్రంలో 24 రోజులు అంగన్వాడి ఉద్యోగులు నిరవధిక సమ్మె చేశారు. ఈ సమ్మె సందర్భంగా గత బి.ఆర్.ఎస్. ప్రభుత్వం లిఖితపూర్వకంగా ఇచ్చిన హామీలను కొత్తగా ఎన్నికైన రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వానికి వివిధ సందర్భాలలో వినతి పత్రాల ద్వారా ఆందోళనల ద్వారా ప్రభుత్వ దృష్టికి తీసుకువచ్చినాం. అంగన్వాడిల సమస్యలను పరిగణలోకి తీసుకోక పోవడం అన్యాయం అని ఆవేదన వ్యక్తం చేశారు.

## గాజులరామారం డివిజన్ బిజెపి శ్రేణులకు దిశా నిర్దేశం చేసిన కార్పొరేటర్ రావుల శేషగిరి



**కుత్బుల్లాపూర్, జూలై 18 (నినాదం న్యూస్)** : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం డివిజన్ షణ్ముఖ పురంలో బిజెపి నాయకులు గాజులరామారం డివిజన్ కార్పొరేటర్ రావుల శేషగిరి కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. జిల్లానాయకత్వం ఆధ్వర్యంలో ఈ నెల 20న గాజులరామారం డివిజన్ లొ జరగబోయే జిల్లా కార్యవర్గ సమావేశానికి సంబంధించిన డివిజన్ కార్యకర్తలతొ చర్చించి దిషా నిర్దేశం చేశారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి పలు సూచనలు చేశారు. గాజులరామారంలో నిర్వహించే జిల్లాస్థాయి సమావేశంలో ఎటువంటి లోపాలు లేకుండా విజయవంతం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు సాయినాథ్ నేత, జిల్లా కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి, డివిజన్ ప్రధాన కార్యదర్శి జ్ఞానేశ్వర్, ట్రెజరర్ బాలకృష్ణ, ఓబిసి మోర్చా అధ్యక్షులు లక్ష్మణ్, మహిళా మోర్చా అధ్యక్షురాలు రేవతి సింగ్, సీనియర్ నాయకులు రావుల రాజు, సింగారం మల్లేష్, మురళి కృష్ణ, ఆనంద్, గుండురావు, లక్ష్మణ్ గౌడ్, శ్రీను, రాజు, నరసింహా, రాజు ,పులి నరేష్, భాస్కర్, తిమ్మయ్య నాయకులు కార్యకర్తలు హాజరైనారు.

## రైతులకు రుణమాఫీ పండగ

**-హర్షం వ్యక్తం చేసిన అన్నదాతలు**

**-ముఖ్యమంత్రి చిత్ర పటానికి పాలాభిషేకం చేసిన,**

**-ఎమ్మెల్యే కాలే యాదయ్య**




**చేవెళ్ల జులై 18( నినాదం న్యూస్):-** చేవెళ్ల మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి ఎమ్మెల్యే కాలే యాదయ్య పాలాభిషేకం చేశారు.అనంతరం సంబరాలు నిర్వహించిన రైతు వేదికలో సీఎం వీడియో కాన్ఫరెన్స్లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాలే యాదయ్య మాట్లాడుతూ... దేశంలోనే తెలంగాణ రాష్ట్రంలో ఏకకాలంతో 2 లక్షల రుణమాఫీ దేశంలోనే నెంబర్ వన్ గా తెలంగాణ నిలిచింది.ఈరోజు లక్ష రూపాయల రుణమాఫీని చేవెళ్ల రైతు వేదికలో నిర్వహించారు. రైతులందరికీ ఎవ్వరికీ ఇబ్బంది కాకుండా బ్యాంకులలో కలెక్టర్ కార్యాలయంలో సహకార బ్యాంకులో జామ చేయడం జరిగింది.ఆగస్టు 15 వరకు పూర్తిగా రుణమాఫీ జరుగుతుందని అని అన్నారు.రాహుల్ గాంధీ ఇచ్చిన మాటను విశ్వసించి,మీకు ఇచ్చిన మాట ప్రకారం రైతు రుణమాఫీ పథకం ద్వారా మీ ఖాతాలలో డబ్బులు జమ చేయడం జరిగిందఅన్నారు.వ్యవసాయం లాబాసాటిగా సాగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను ఈ రుణమాఫీ పండుగను మీ ఇంటిల్లిపాది అందరితో కలిసి జరుపుకోవాలని కాంక్షిస్తూ.. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల రైతులు కాంగ్రెస్ నాయకులు అధికారులు పాల్గొన్నారు.



# జిల్లా విద్యార్థికి దక్కిన అరుదైన గౌరవం



**ఖమ్మం, జూలై 18, ( నినాదం న్యూస్):** జిల్లాకు చెందిన విద్యార్థి అజ్మీరా రవీంద్ర నాయక్ కు లండన్ లోని ప్రతిష్టాత్మక కేంబ్రిడ్జ్ యూనివర్సిటీలో బీటెక్ లో గ్రాడ్యుయేషన్ పట్టా లభించింది. రఘునాధపాలెం మండలం పంగిడి, కేవి బంజర గ్రామానికి చెందిన విద్యార్థి రవీంద్ర నాయక్ కు కంప్యూటర్ సైన్స్ లో బీటెక్ పట్టా అందింది. బుధవారం కేంబ్రిడ్జ్ యూనివర్సిటీలో జరిగిన గ్రాడియేషన్ డే లో రవీంద్ర నాయక్ యూనివర్సిటీ అధికారులు చేతుల మీదుగా ఇంజనీరింగ్ పట్టాను అందుకున్నారు. ఇంటర్మీడియట్ అనంతరం లండన్ క్రేంబిడ్జ్ యూనివర్సిటీలో బీటెక్ ఇంజనీరింగ్ చదివి అత్యుత్తమ ర్యాకింగ్ తో పట్టా పొందడం జిల్లాకు దక్కిన అరుదైన గౌరవం గా ఉంది. అజ్మీరా రవీంద్ర నాయక్ 5వ తరగతి వరకు బల్లేపల్లిలోని ఎస్ ఎఫ్ ఎస్ స్కూల్లో , హై స్కూల్, ఇంటర్ విద్యను న్యూ విజన్ విద్యాసంస్థలో పూర్తి చేశారు. తన తండ్రి మాజీ జెడ్పిటిసి వీరూ నాయక్ కు తన ఆత్మీయ మిత్రుడు సుధాకర్ బాబు పిల్లలు చదువుల పట్ల తీసుకోవలసిన జాగ్రత్తలను వివరిస్తుండడంతో వీరూ నాయక్ తన కుమారుడ్ని ఇంటర్ పూర్తి కాగానే లండన్ లోని ప్రతిష్టాత్మక క్రేంబ్రిడ్జ్ యూనివర్సిటీలో సీటు సాధించేలా ప్రోత్సహించారు. దీంతో అజ్మీరా రవీంద్ర నాయక్ ఇంటర్ అనంతరం కేం బ్రిడ్జి యూనివర్సిటీలో 4 సంవత్సరాల బీటెక్ లో చేరి కంప్యూటర్ సైన్స్ కోర్సును విజయవంతంగా పూర్తి చేసి బుధవారం గ్రాడియేషన్ పట్టాను అందుకున్నారు. లండన్ కేం బ్రిడ్జిలో బీటెక్ విద్యను పూర్తి చేసిన రవీంద్ర నాయక్ ఎమ్మెస్ కోర్సులో ప్రవేశం పొందేందుకు సన్నద్ధమవుతున్నారు. రవీంద్ర నాయక్ సోదరుడు ఉపేంద్ర నాయక్ ఢిల్లీలో సివిల్స్ సాధించేందుకు శిక్షణ పొందుతున్నారు. జిల్లా వాసి అజ్మీరా రవీంద్ర నాయక్ క్రేం బ్రిడ్జి యూనివర్సిటీలో బీటెక్ కోర్సును పూర్తి చేయడంతో పాటు యూనివర్సిటీలో టాపర్గా నిలవడం పట్ల రవీంద్ర నాయక్ ను పలువురు అభినందనలు తెలిపారు. రవీంద్ర నాయక్ పేరెంట్స్ వీరూ నాయక్, కుమారి లకు శుభాభినందనలు తెలియజేశారు.

# దేశంలోనే రుణమాఫీ చారిత్రాత్మకం



**ఇల్లందు,జూలై18(నినాదం న్యూస్):**తెలంగాణలో గురువారం కాంగ్రెస్ ప్రభుత్వం రూ.లక్షలోపు రైతు రుణాలు మాఫీ చేసింది.సాయంత్రం 4 గంటలకు రుణమాఫీ ప్రక్రియను సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించారు.నేరుగా 11.50 లక్షల మంది రైతుల రుణ ఖాతాల్లోకి నిధులు జమ అయ్యాయి.ఇందులో భాగంగా వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో మండల పరిధిలోని సుధిమళ్ళ రైతు వేదికలో రైతుల రుణమాఫీ పై ఏర్పాటు చేసిన ముఖ్యమంత్రి టెలికాన్ఫరెన్స్ లో ఎమ్మెల్యే కోరం కనకయ్య,జిల్లా కలెక్టర్ జితేశ్ వి.పాటిల్ రైతులతో కలిసి పాల్గొన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ నేరుగా టెలికాన్ఫరెన్స్ ద్వారా రైతులతో మాట్లాడారు. ప్రతి రైతుకు రుణ విముక్తి కల్పించాలన్నదే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమన్నారు.దీంతో రైతు రుణమాఫీపై రైతులు హర్షం వ్యక్తం చేశారు.అనంతరం రైతులు భారీ ర్యాలీ నిర్వహించి సంబురాలు చేసుకున్నారు.ఇచ్చిన మాట నిలబెట్టుకొని రైతులకు అండగా నిలిచిన కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు,రైతులు పాలభిషేకం చేసి అభిమానాన్ని చాటుకున్నారు.కార్యక్రమంలో ఉద్యానవాస శాఖ అధికారి సూర్యనారాయణ,ఎమ్మార్వో,పోలీస్ అధికారులు, కాంగ్రెస్ నాయకులు,వ్యవసాయ శాఖ అధికారులు,రైతులు పాల్గొన్నారు.

**మాట ఇచ్చాడు..నెరవేర్చాడు** ప్రజా సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టడంతో పాటు వాటిని అమలు చేయడంలో ఒక్క కాంగ్రెస్ తోనే సాధ్యమని ఎమ్మెల్యే కోరం కనకయ్య అన్నారు.ఎన్నికల ముందు వరంగల్ డిక్లరేషన్ లో రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ పై ఇచ్చిన మాట ప్రకారం కాంగ్రెస్ పార్టీ నిలబెట్టుకొని రైతులకు భరోసానిచ్చిం దన్నారు.ఇల్లందు మండలంలో 1390 మంది లబ్ధిదారులతో పాటుగా రాష్ట్ర వ్యాప్తంగా ఏకకాలంలో లక్ష రూపాయల రైతు రుణమాఫీ చేయబోతున్న రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు.

# కాంగ్రెస్ గూటికి చేరిన సక్రు.. బిఆర్ఎస్‌కు రాజీనామా



**కారేపల్లి, జూలై 18 (నినాదం న్యూస్) :**

కారేపల్లి మండల పరిధిలోని భాగ్యనగర్ తండ టిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు గ్రామపంచాయతీ వార్డు మెంబర్ వాంకుడోత్ సక్రు ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి, రాజ్యసభ సభ్యులు రేణుక చౌదరి, వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్, జిల్లా అధ్యక్షులు దుర్గాప్రసాద్ సమక్షంలో ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆఫీసులో కాంగ్రెస్ పార్టీ లో చేరారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన వారు బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు వాంకుడోత్ సక్రూ, గ్రామ శాఖ ప్రధాన కార్యదర్శి గుగులోత్ దంజిలాల్, వార్డు మెంబర్ భూక్య రాము కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలో ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఉసిరికాయలపల్లి మాజీ ఎంపీటీసీ గడ్డం వెంకటేశ్వర్లు, పోలంపల్లి మాజీ సర్పంచ్ ధారావత్ భద్రు నాయక్, గుగులోతు వీరన్న పులసం వీరభద్రం, బండారి రాములు, లకావత్ రాజేష్, బానోత్ హనుమ, రాజేష్, మూడ్ బాలాజీ (బాలు) తదితరులు పాల్గొన్నారు..

# చారకొండ మండలాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతా

**మహేశ్వరం, జులై 18 (నినాదం న్యూస్):**
చారకొండ మండల పరిధిలోని అన్ని గ్రామాలను ఆదర్శంగా తీర్చేది తెలంగాణ రాష్ట్రంలోని ఆదర్శంగా నిలవాలని అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ అన్నారు. గురువారం నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గం చారకొండ మండలం తిమ్మాయపల్లి గ్రామంలో నూతన గ్రామపంచాయతీ భవనాన్ని నిర్మాణం శంకుస్థాపనకు ముఖ్య అతిథులుగా హాజరైన డిసిసి అధ్యక్షులు డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ ప్రారంభించారు. స్థానిక నాయకులు మర్యాదపూర్వక కలిసి ఆయనకు పూలమాలలు వేసి శాలువాతో ఘనంగా సత్కరించారు. అనంతరం వన వోత్సవంలో మొక్కలు నాటి నీరు పోశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు బాలాసింగ్ టాకూర్, వెంకట్ గౌడ్, బల్ రామ్ గౌడ్ ,విజేందర్ గౌడ్, స్థానిక నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు

## అందరికీ అందుబాటులో వైద్యం అందిస్తున్న గ్రేస్ జనరల్ హాస్పిటల్ వైద్య బృందం



**ఖమ్మం జిల్లా ప్రతినిధి జూలై 18.(నినాదం న్యూస్):**
ఖమ్మం జిల్లా వైరా రోడ్ కొనిజర్ల మండలం, హెచ్ పీ పెట్రోల్ బంక్ ఎదురుగా ,వైరా రోడ్ తనికెళ్ళ గ్రామం ,మెయిన్ రోడ్డు లో ఉన్న కార్పొరేట్ హాస్పటల్ కు దీటుగా అతి తక్కువ ఖర్చుతో అందరికి అందుబాటులో వైద్యం, అందిస్తున్న ,గ్రేస్ జనరల్ హాస్పటల్ బృందం ,గురువారం రోజు అమ్మపాలెం గ్రామ నందు మెడికల్ క్యాంపు నిర్వహించారు, ఈ కార్యక్రమంలో డాక్టర్ పి సురేందర్ ,డాక్టర్ విక్టోరియా, డాక్టర్ జాన్ పాషా ,డాక్టర్ అర్చన, హరి ,తదితరులు పాల్గొన్నారు .వర్షాకాలం సందర్భంగా మలేరియా డెంగ్యూ జ్వరాలు నుండి బయట పడాలంటే శుభ్రంగా ఉండాలని ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉండాలని ఆరోగ్యం పట్ల అశ్రద్ధ చేయొద్దని గ్రామంలో ఉన్న ప్రజలకి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న, ప్రజలు, ముఖ్య అతిథులు గ్రామ నాయకులు ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు షేక్ గాలిబ్ పాషా,రంజాన్ వెంపటి, శ్రీను, టి రామ్మూర్తి , సిపిఎం గ్రామ కార్యదర్శి బొమ్మగాని భాస్కర్, సిహెచ్ నాగేశ్వరరావు, తదితరులు గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## రైతు రుణమాఫీపై అంబరాన్నంటిన సంబురాలు

**-రైతును రాజు చేయడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం**

**-మండల అధ్యక్షులు రామనరసయ్య**

**ఆళ్లపల్లి జూలై 18 నినాదం న్యూస్ :**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రుణమాఫీ పథకం అమలుపై గురువారం మండల కేంద్రంలోని రైతు వేదికలో రైతు రుణమాఫీ నిధుల విడుదల కార్యక్రమాన్ని వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రైతులు, ప్రజాప్రతినిధులు, అధికారులు వీక్షించారు. మండలంలో 638 మంది లబ్ధిదారులు రుణమాఫీ జాబితాలో ఉన్నట్లు ఏవో రామారావు తెలిపారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పాయం రామనరసయ్య ఆధ్వర్యంలో రుణమాఫీ చేసిన సందర్భంగా మండల కేంద్రంలోని బస్టాండ్ సెంటర్లో బాణసంచా కాల్చి సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు రామ నర్సయ్య మాట్లాడుతూ... ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ అన్ని వర్గాల సంక్షేమానికి కృషి చేస్తుందన్నారు. గత ఎన్నికల్లో ఇచ్చిన హామీల అమలుకు కట్టుబడి రెండు లక్షల రూపాయల రైతు రుణమాఫీ ప్రభుత్వం చేస్తుందన్నారు. కాంగ్రెస్ పార్టీ రైతు పక్షపాతి అని అనాదిగా రైతుల శ్రేయస్సు కోసం సంక్షేమం కోసం పాటుబడ్డ చరిత్ర కాంగ్రెస్ పార్టీదని అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి కొమరం హనుమంతు, వైస్ ఎంపీపీ రేస్ ఎల్లయ్య, తాళ్లపల్లి వెంకన్న, వీరభద్రచారి, ఇల్లందు విద్యుత్తు సంస్థ ఏడీఏ కోటేశ్వరరావు, ఏఈఓ వంశీ, మర్కోడు కస్టర్ అరుణ, మాజీ ఎంపీపీ పెండకట్ల పాపారావు,పడిగ సమ్మయ్య, నాయకులు వాసం శ్రీకాంత్, ముత్తిలింగం, బుర్రవెంకన్న, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ఆఫీసులో సంబరాలు

**కారేపల్లి, జూలై 18 (నినాదం న్యూస్):**



రైతు రుణమాఫీ ప్రకటించడంతో కారేపల్లిలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో గురువారం కాంగ్రెస్ నాయకులు సంబరాలు జరిపారు. సీఎం రేవంత్ రెడ్డి, వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్ ఫోటో లకు పాలాభిషేకం చేశారు. రైతు కష్టాలు తీర్చే ప్రభుత్వంగా కాంగ్రెస్ నిలుస్తుందని అన్నారు. రైతన్నలకు వెన్నముకగా కాంగ్రెస్ అధిష్టానం ఉంటుందని తెలిపారు. కెసిఆర్ పాలనలో ఎన్నో కష్టాలు అనుభవించిన వారందరి ముఖాల్లో నేడు చిరునవ్వులు కనిపిస్తున్నాయని అన్నారు.కాంగ్రెస్ నాయకురాలు పగడాల మంజుల, సొసైటీ డైరెక్టర్లు అడ్డగోడ ఐలయ్య, బానోత్ హీరాలాల్ నాయక్, ఛాయాదేవి పాల్గొన్నారు.

## అటవీ హక్కుల పట్టాలకు పంట రుణాలు ఇవ్వాలి

### తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం డిమాండ్



**కాటారం జూలై 18 నినాదం న్యూస్ :** అటవీ హక్కుల పట్టాలకు పంట రుణాలు ఇవ్వాలని తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం జిల్లా కమిటీ పక్షాన డిమాండ్ చేశారు కాటారం మండల కేంద్రంలో తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కమిటీ సమావేశం జిల్లా అధ్యక్షులు సూదుల శంకర్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆగస్టు 9 ప్రపంచ ఆదివాసి దినోత్సవానికి సంబంధించిన కరపత్రాలు ఆవిష్కరించారు అనంతరం తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి పోలం రాజేందర్ మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా పోరాడి సాధించుకున్న అటవీ హక్కుల పత్రాలకు పంట రుణాలు ఇవ్వడం లేదని వారు అన్నారు రైతులు ప్రైవేటు వడ్డీ వ్యాపారస్తులను ఆశ్రయించి పంట పెట్టుబడి పెట్టడం మూలంగా పండిన పంట మొత్తం వారికే తాకట్టు పెట్టడం అవుతుందని, పోడు రైతుల మీద ప్రభుత్వాలు వివక్ష విడనాడాలని అన్నారు, ఈ జిల్లాలో అటవి పట్టాలు పొందిన రైతులు పదివేల వరకు ఉంటారని ఇంత పెద్ద సంఖ్యలో ఉన్న రైతులు పంటలకు పెట్టుబడి సరైన సమయంలో అందక తీవ్రంగా నష్టపోవలసిన పరిస్థితి నెలకొంటుందని, అట్లాంటి పరిస్థితి రాకుండా ప్రభుత్వం ఆదుకోవాలని వారి డిమాండ్ చేశారు, అదేవిధంగా ఆగస్టు 9వ తారీఖున కాటారం మండల కేంద్రంలో జరిగే ప్రపంచ ఆదివాసి దినోత్సవం కి పెద్ద సంఖ్యలో ఆదివాసి మేధావులు,ఉద్యోగులు, పెద్దలు, యువతీ యువకులు, విద్యార్థులు, మహిళలు ఆదివాసి ప్రజానీకం అంత పెద్ద సంఖ్యలో హాజరై ఆదివాసి కలలు సంస్కృతి సాంప్రదాయాలు ఉట్టిపడే విధంగా ఈ యొక్క సభను ప్రపంచ ఆదివాసి దినోత్సవ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు మేకల రాజు, తడండ్ల శ్రీను,మద్దుకూరి శ్రీను, బిల్లం శరత్, కాపుల విజయ్,దయ్యం.వినోద్ తదితరులు ఉన్నారు.

## మంథనిలో రైతు రుణమాఫీ సంబరాలు



**మంథని టౌన్ జులై 18 (నినాదం న్యూస్):** పెద్దపల్లి జిల్లా మంథనిలో గురువారం రైతు రుణమాఫీ సంబరాలను కాంగ్రెస్ శ్రేణులు మంథని చౌరస్తాలో రైతులతో కలిసి బాణసంచా కాల్చి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు సోదరుడు శ్రీనుబాబు ,మున్సిపల్ చైర్ పర్సన్ పెంద్రి రమ సురేష్ రెడ్డి ,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఐలి ప్రసాద్ తో కలిసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఐటి పరిశ్రమల మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు . అనంతరం శ్రీను బాబు మాట్లాడు వరంగల్ డిక్లరేషన్ సభ లో రాహుల్ గాంధీ సమక్షంలో కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర రైతాంగానికి ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ చేస్తామని మాట ఇవ్వడం జరిగిందని అన్నారు. మాటకు కట్టుబడి సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు శ్రీధర్ బాబు , తుమ్మల నాగేశ్వరరావు మొదటగా లక్ష రూపాయలు వరకు రుణమాఫీ చేయడం జరుగుతుందని అన్నారు. భారతదేశంలోనే ఒకే సారి రుణమాఫీ చేయడం, ఇది ఒక చారిత్రాత్మక నిర్ణయమని, ఆగస్టు 15లోగా రెండు లక్షల రుణమాఫీ జరుగుతుందని అన్నారు. రైతులు ఆర్థికంగా ఎదగాలని ఆనాడు మేనిఫెస్టో చైర్మన్గా శ్రీధర్ బాబు ఉండి రైతు కష్టాలు తెలిసిన వ్యక్తిగా మేనిఫెస్టోలో రెండు లక్షల వరకు రుణమాఫీ అంశాన్ని పొందుపరచారని గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాట ప్రకారం రాష్ట్రం అప్పుల ఊబిలో ఉన్న కూడా ఇచ్చిన మాట కోసం రెండు లక్షల రుణమాఫీ చేయడం జరిగింది అన్నారు. ఇది ప్రజా ప్రభుత్వం అని రైతులు మా మీద పెట్టిన నమ్మకాన్ని నిలబెట్టుకున్నామని అన్నారు. రైతే రాజును చేయాలన్నదే మా లక్ష్యం అని అన్నారు. రానున్న రోజులలో మరిన్ని సంక్షేమ పథకాలు ప్రజలకు చేరేలా కృషి చేస్తామని అన్నారు. ఈ ప్రాంత రైతులందరి తరఫున ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళనాయకురాల్లు పాల్గొన్నారు.

# రైతులకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం

### ప్రభుత్వ విప్, అడ్లూరి లక్ష్మణ్ కుమార్



**వెల్గటూర్, జులై 18 :** రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. వెల్గటూర్, ఎండపల్లి మండలాలలో రైతు వేదికలలో రుణమాఫీ సంబరాలను గురువారం ఘనంగా జరుపుకున్నారు. ఇట్టి రుణమాఫీ సంబరాలకు ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ హాజరై, ఈ సందర్భంగా మాట్లాడుతూ. ఎన్నికల్లో ఇచ్చిన హామీల మేరకు రైతులకు రుణమాఫీ చేసేందుకు కాంగ్రెస్ సర్కార్ సిద్ధమైందని, తొలి విడత నేడు రూ. లక్ష లోపు రైతు రుణాలను మాఫీ చేయనుందని అన్నారు. ఎందుకు సంబంధించి వ్యవసాయ శాఖ, బ్యాంకర్లు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారని, నేరుగా ఈ రుణమాఫీ సొమ్మును రైతుల ఖాతా ల్లోకి ప్రభుత్వం జమ చేయనుందని ఉన్నారు. మిగతా మొత్తాన్ని కూడా దశలవారీగా ఆగస్టు 15లోగా రుణమాఫీ చేయనుందని పేర్కొన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో అధికారం లోకి రాగానే రైతులకు రూ. 2 లక్షల లోపు రుణమాఫీ హామీ ఇచ్చిన సంగతి తెలిసిందేనని, కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను అన్ని విధాలుగా ఆదుకుంటామని అడ్లూరి స్పష్టం చేశారు. తాసిల్దార్ ఆర్ శేఖర్, ఎంపీడీవో రవీందర్ రెడ్డి, సహకార సంఘం చైర్మన్ లు గోలి రత్నాకర్, గూడ రామిరెడ్డి, సహకార సంఘం మాజీ చైర్మన్ లు మద్దుల గోపాల్ రెడ్డి, పోనుగోటి రామ్మోహన్ రావు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు తాటిపర్తి శైలేందర్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు గుండేటి జితేందర్ రెడ్డి, మాజీ సర్పంచ్ మెరుగు మురళి, మాజీ ఉపసర్పంచ్ గుండేటి సందీప్ రెడ్డి, మాజీ ఎంపీటీసీలు అనుమాల మంజుల, రంగు తిరుపతి, మెరుగు నరేష్, గండ్ర శ్రీకాంత్ రావు, యూత్ అధ్యక్షుడు పూదర రమేష్, గొల్ల తిరుపతి, ఏవో కరుణ, ఏఈఓ మౌనిక, అజయ్, వనపర్తి గిరిధర్, కస్తూరి తిరుమలేష్, జూపాక ప్రవీణ్, డైరెక్టర్ బోడ కుంటి అశోక్, పంజాల తిరుపతి, పలు గ్రామాల రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగాల పేరుతో మోసం చేసిన ముగ్గురు వ్యక్తుల అరెస్ట్

### జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పి శ్రీ కిరణ్ ఖరే

**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి జూలై 18 నినాదం న్యూస్:** ఉద్యోగాల పేరుతో మోసాలకు పాల్పడుతున్న ముగ్గురు వ్యక్తులను అరెస్టు చేసినట్లు జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ శ్రీ కిరణ్ ఐపీఎస్ గురువారం పత్రిక సమావేశంలో తెలిపారు.అరెస్టు చేసిన నిందితుల వివరాలు ఇలా ఉన్నాయి. భూపాలపల్లి జిల్లా కలెక్టర్ కార్యాలయం మరియు జిల్లా పోలీస్ కార్యాలయం లలో సెక్యూరిటీ గార్డ్స్ మరియు స్వీపర్ పోస్టులకు కాంట్రాక్టు పద్ధతిలో పనిచేయుటకు కాంట్రాక్టు తనకి వస్తుందని నమ్మబలికి కరీంనగర్ టౌన్ కు చెందిన 1గుర్రం శ్రీనివాసరావు. 2) సన్నాయిల సుభాష్. సుభాష్ కాలనీ భూపాలపల్లి. 3) మోకిడి అశోక్ కాసింపల్లి భూపాలపల్లి జిల్లాలోని నిరుద్యోగులు మరియు ఆశావాహుల వద్ద నుండి ఒక్కొక్కరి వద్ద నుండి లక్ష నుండి రెండు లక్షల వరకు మొత్తం దాదాపు 50 నుండి 60 లక్షలు వసూలు, చేసి కొన్ని రోజులు జాబు కల్పించినట్లు వారిచే డ్యూటీలు చేయించి, జీతాలు ఇవ్వకుండా తప్పించుకు తిరిగేసరికి వారికి అనుమానం రావడంతో గుర్రం శ్రీనివాసరావు ను నిలదీయగా కొంత మందికి డబ్బులు తిరిగి ఇచ్చాడు, మిగతా బాధితులకు చెక్కులు రాసి ఇవ్వగా శ్రీనివాసరావు అకౌంట్ లో డబ్బులు లేకపోయేసరికి డబ్బులు చెల్లించిన నిరుద్యోగులు శ్రీనివాసరావు ను నిలదీసి అడగగా అతడు మరియు అతని కింద పని చేసే వ్యక్తులు అందరు కలిసి భూపాల్పల్లి కలెక్టరేట్ కార్యాలయం పక్కన వారిని కొట్టి వారి వద్ద గల చెక్కును, లాక్కుని, చంపుతానని బెదిరించగా విషయమై భాదితుడైన పిర్యాదిదారుడు దొంగల చందు గాంధీ నగర్. భూపాలపల్లి పోలీస్ స్టేషన్ లో శ్రీనివాసరావు, అతని కింద పనిచేసే సుభాష్, అశోక్ పై ఫిర్యాదు చేయగా వారిపై కేసు

నమోదు చేసి నిందితులైన పై వారిని పట్టుకొని వారి నుండి చెక్కును, వారి వద్ద గల ఒక కారును స్వాధీనపరచుకొని గురువారం వారిని రిమాండ్ కు తరలించారని జిల్లా ఎస్పీ తెలిపారు ఈ సందర్భంగా ఎస్పి శ్రీ కిరణ్ ఖరే మాట్లాడుతూ ఎవరైనా ఇలా నిరుద్యోగుల మరియు ఆశవాహలను ఆసరాగా చేసుకుని ఉద్యోగాలు పెట్టిస్తామని డబ్బులు వసూలు చేసి మోసం చేస్తే చట్ట పరంగా వారిపై కఠిన చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించినారు. అలాగే ఎవరైనా ఇలా మోసపోయి ఉంటే వెంటనే వచ్చి సంబధిత పోలిసు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయాలని ఎస్పి కోరారు. ఈ కేసు ఛేధనలో ఉత్తమ విధులు నిర్వర్తించిన డిఎస్పీ సంపత్ రావు, భూపాలపల్లి సీఐ నరేష్ కుమార్, భూపాలపల్లి, సిసిఎస్ ఎస్ఐ లు ప్రసాద్, సుధాకర్, రమేష్, సీసీఎస్ హెడ్ కానిస్టేబుల్ సదానందం, భూపాలపల్లి పిఎస్ కానిస్టేబుల్లు వెంకట్ రెడ్డి, శ్రీనివాస్, రాంబాబులను ఎస్పి కిరణ్ ఖరే అభినందించారు.

## చారిత్రాత్మక నిర్ణయం తీసుకున్న తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం



**వరంగల్ జిల్లా ప్రతినిధి జూలై 18 (నినాదం న్యూస్):** గ్రేటర్ వరంగల్ పశ్చిమ నియోజకవర్గం వరంగల్ లోని హనుమకొండ సుబేదారి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం నందు రైతులకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ రెండు లక్షల రుణమాఫీలో భాగంగా గురువారం లక్షలోపు ఉన్న రైతులకు అకౌంట్లోకి రుణమాఫీ డబ్బులు వేస్తున్న శుభ సందర్భంగా సీఎం ఎ రేవంత్ రెడ్డి చిత్రపటానికి వర్ధన్నపేట నియోజకవర్గ పరిధిలోని రైతులు, నాయకులతో కలిసి పాలాభిషేకం చేసిన వర్ధన్నపేట శాసనసభ్యులు,మాజి ఐపీఎస్ అధికారి కె ఆర్ నాగరాజు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మీడియా తో మాట్లాడుతూ జాతీయ కాంగ్రెస్ పార్టీ తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా వరంగల్ లో ఏర్పాటు చేసిన రైతు డిక్లరేషన్ లో భాగంగా ప్రజలు ఆశీర్వదించి అధికారంలోకి వస్తే రెండు లక్షల వరకు ఉన్న పంట రుణాలు మాఫీ చేస్తామని, మేనిఫెస్టోలో పొందుపరచడం జరిగినదని, తెలంగాణ ప్రజలకు ఇచ్చిన హామీల మేరకు వరంగల్ లో రాహుల్ గాంధీ చేసిన ప్రకటన మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆగస్టు 15 లోపు 2 లక్షల రూపాయల పంట రుణాల మాఫీ చేస్తామన్న హామీ మేరకు.18 జులై 2024న మొదటి విడతగా లక్షరూపాయల పంట రుణాలు తీసుకున్న రైతుల ఖాతాల్లో నిధులు జమ చేయబోతున్నారు. దేశంలో ఏ ప్రభుత్వం చేయని సాహసం తెలంగాణ ప్రభుత్వం చేస్తున్నదని, రైతులను అప్పుల ఊబి నుండి బయటకు తీసుకు రావాలనే సంకల్పంతో, తెలంగాణ రాష్ట్రం ఆర్థికపరమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నప్పటికి, రైతులకు ఇచ్చిన మాటను నిలబెట్టుకోవడానికి రుణమాఫీకి పూనుకుందని ఇది ఒక సాహసోపేతమైన నిర్ణయం. సోనియాగాంధీ తెలంగాణ ప్రజలకు ఇచ్చిన మాట మేరకు రాజకీయంగా అనేక ఇబ్బందులు ఎదుర్కొని తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చారు. అదేవిధంగా రాహుల్ గాంధీ హామీ మేరకు తెలంగాణ ప్రభుత్వం 2లక్షల రుణమాఫీకి ముందుకు వచ్చింది. మొదటి విడతగా రుణమాఫీ చెందుతున్న రైతులందరికీ అభినందనలు తెలియచేస్తున్నానము అలాగే నిరుద్యోగులు రాష్ట్ర ప్రభుత్వం డీఎస్సీ నోటిఫికేషన్ వేస్తుంది ప్రతిపక్షాలు చేసే అసత్యాలను పట్టించుకో కుండా రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చే నోటిఫికేషన్ లో ఉద్యోగాలు సాధించుకోవాలని మీడియా ముఖంగా తెలియజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో హనుమకొండ జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు పింగిలి వెంకట్రాం నరసింహారెడ్డి, టీపీసీసీ లీగల్ సెల్ వైస్ చైర్మన్ నిమ్మని శేఖర్ రావు, రైతు సంఘం నాయకులు, రైతులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## మంథనిలో ఘనంగా కట్టమైసమ్మ బోనాలు



**మంథని టౌన్ జూలై 18 (నినాదం న్యూస్)** మున్సిపల్ పరిధి లోని దొంతుల వాడ నాయి బ్రాహ్మణ విధులో కట్ట మైసమ్మ బోనాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మున్సిపల్ చైర్ పర్సన్ పెండ్రి రమ సురేష్ రెడ్డి పాల్గొని కట్ట మైసమ్మను దర్శించు కున్నారు అనంతరం నాయి బ్రాహ్మణ సంఘం సభ్యులు మున్సిపల్ చైర్ పర్సన్ ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో నాయి బ్రాహ్మణ మహిళా సోదరిమణులు ,నాయి బ్రాహ్మణ సంఘం నాయకులు మంథని సురేష్ మంథని సతీష్, మంథని వేణు మంతన్ లక్ష్మణ్ , విష్ణ భక్తుల రఘు, సమ్మట కనకయ్య, మంథని హరీష్, చంద్రశేఖర్, సూరి, ప్రదీపు మంథని తిరుపతి, కిషన్, విష్ణు భక్తుల భాను పాల్గొన్నారు.

## రేవంత్ సర్కార్ చారిత్రాత్మక నిర్ణయం

**గుంజపడుగు రైతు వేదిక వద్ద రేవంత్ రెడ్డి, శ్రీధర్ బాబు చిత్రపటానికి పాలాభిషేకం - మంథని సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్**



**మంథని జూలై 18 (నినాదం న్యూస్):** తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు రుణమాఫీకి నిధులు విడుదల చేయడం పట్ల మంథని మండలం గుంజపడుగు గ్రామంలోని రైతు వేదిక వద్ద సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు, రైతులు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఐటి, పరిశ్రమలు, శాసన సభ వ్యవహారాల శాఖ మాత్యులు, మ్యానిఫెస్టో కమిటీ చైర్మన్ దుద్దిళ్ల శ్రీధర్ బాబు చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ముందుగా రైతు వేదికలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. అనంతరం మంథని సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ మాట్లాడుతూ, చరిత్రలోనే కనివినీ ఎరుగని రీతిలో అధికారంలోకి వచ్చిన కొద్ది నెలల్లోనే ఏకకాల రుణమాఫీ అమలుకు రాష్ట్ర ప్రభుత్వం స్వీకారం చుట్టడం చారిత్రాత్మక నిర్ణయమని అన్నారు. రాష్ట్రంలోని రైతులందరికి ఎన్నికల్లో ఇచ్చిన రూ.2లక్షల రుణమాఫీ హామీ మేరకు ముందుగా లక్ష రూపాయల వరకు రుణాలు ఉన్న రైతులకు నిధులు విడుదల చేయడం అభినందనీయమని అన్నారు. ఈకార్యక్రమంలో మాజీ ఎంపిపి కొండ శంకర్, ఏఎంసి మాజీ చైర్మన్ ఆకుల కిరణ్, టీపీసీసి ఎలక్షన్ కమిషన్ కో ఆర్డినేషన్ కమిటీ మెంబర్ శశిభూషణ్ కాచే, మున్సిపల్ చైర్పర్సన్ పెండ్లి రమ-సురేష్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు అజీంఖాన్, కిసాన్ సెల్ జిల్లా చైర్మన్ ముస్కుల సురేందర్ రెడ్డి, మాజీ వైస్ ఎంపిపి ఊదరి శంకర్, నాయకులు ఊదరి లచ్చయ్య, కడారి బాపు, కవిత రమేష్, పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

## తాటి చెట్టు పై నుంచి పడి గీత కార్మికునికి గాయాలు

**జమ్మికుంట, జూలై 18 (నినాదం న్యూస్ )**తాటిచెట్టు పై నుంచి ప్రమాదవశాత్తు కింద పడగా గీత కార్మికినికి గాయాలైన సంఘటన ఇల్లందకుంట మండలంలోని సిరిసేడు గ్రామంలో గురువారం చోటుచేసుకుంది. స్థానికులు కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం సిరిసేడు గ్రామానికి చెందిన నాగపూరి సంతోష్ గౌడ్ రోజు వారి కులవృత్తిలో భాగంగా తాటి చెట్టు నుండి కల్లు తీసే క్రమంలో ప్రమాదవశాత్తు కింద పడి తీవ్ర గాయాలయ్యాయి... గమనించిన స్థానికులు కుటుంబ సభ్యులకు సమాచారం ఇవ్వగా సంతోష్ గౌడ్ ని చికిత్స నిమిత్తం జమ్మికుంట లోని ఓ ప్రవేట్ ఆసుపత్రికి తరలించి వైద్య చికిత్స నిర్వహించారు.. ఈ సందర్భంగా సిరిసేడు గౌడ సంఘం అధ్యక్షుడు దేశిని మల్లయ్య మాట్లాడుతూ కుల వృత్తి నే నమ్ముకొని కల్లు గీస్తూ జీవనం సాగిస్తున్న నాగపూరి సంతోష్ గౌడ్ ప్రమాదవశాస్తూ తాటి చెట్టు పై నుండి కిందపడి వెన్నుముక కు,కాలు తొంటి బాగాన తీవ్ర గాయాలు అయ్యాయని వైద్య ఖర్చుల నిమిత్తం, కుటుంబ పోషణకు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి అతనికి ఆర్థిక సాయం అందించాలని వారు కోరారు..

# రైతన్న కళ్లల్లో ఆనందం నింపడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

**కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు చొప్పరి సదానందం, మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ**



**మంథని జూలై 18( నినాదం న్యూస్):** రైతన్న కళ్లల్లో ఆనందం నింపడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు చొప్పరి సదానందం, మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ అన్నారు. రైతు రుణ మాఫీ సంబురాలను ముత్తారం మండల కేంద్రంలోని రైతు వేదికలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో లబ్దిదారులైన రైతులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి నిర్వహించిన ముఖాముఖిలో పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ రెండు లక్షల రైతు రుణమాఫీ చేయడం సంతోష కరమని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అగ్ర నేత రాహుల్ గాంధీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారంగా ఇందిరమ్మ రాజ్యంలో ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం రెండు లక్షల రూపాయల రుణమాఫీ అమలు చేయడం రాష్ట్ర చరిత్రలో సువర్ణ అక్షరాలతో లిఖించదగిన విషయమని అన్నారు. దేశానికి అన్నం పెట్టే రైతన్న అప్పుల ఊబి నుండి ఆశల సాగు క్షేత్రం వైపు నడిపించే ఒక బృహత్తర సాహసం రైతు రుణమాఫీ పథకం అని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ వేల్పూరి సంపత్ రావు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు బొలినేని బుచ్చం రావు, గాదం శ్రీనివాస్ ఎడవేన సంపత్, సుదాటి సంపత్ రావు, మండల వ్యవసాయాధి కారి చిందం శ్రీకాంత్, విద్యుత్ శాఖ డిఈ ఈశ్వర్ ప్రసాద్, ఎఇ హనుమాన్ దాస్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, రైతులు పాల్గొనారు

# నిరుపేదలకు నిత్యవసర సరుకుల అందజేత



**మంథని జూలై 18(నినాదం న్యూస్):** ముత్తారం మండలం ఖమ్మంపల్లి గ్రామంలో మంథని గామ చారిటబుల్ ట్రస్ట్ వారిచే ముత్తారం మండల కో ఆర్డినేటర్ ఏకు సతీష్ ఆధ్వర్యంలో నిరుపేదలకు నిత్యవసర వస్తువులు ట్రస్ట్ సభ్యులు, మాజీ ఎంపీటీసీలు అల్లం తిరుపతి, బండారి సుధాకర్, మాజీ సర్పంచ్ జక్కుల సదయ్య, ఎస్సి సెల్ డివిజన్ సెక్రటరీ మాట్ల రవి, పాస్టర్ ఏకు శామ్యూల్ చేతులమీదుగా గురువారం అందజేశారు. ఈ సందర్భంగా మండల కో ఆర్డినేటర్ ఏకు సతీష్ మాట్లాడుతూ గామ చారిటబుల్ ట్రస్ట్ సిఈఓ కె.దుర్గాప్రసాద్ పేదలకు సహాయం సేవ చేయాలనే ఉద్దేశ్యంతో ట్రస్టు స్థాపించారని, గామ ట్రస్ట్ ద్వారా అనేక మంది పేద ప్రజలకు ఒక్కసారి ఆహారభృతిలో భాగంగా 500 రూపాయలు రుసుము చెల్లించి కెవైసి చేసుకున్న వారికి 9నెలలు పాటు నిత్యావసర సరుకులు పంపిణి చేస్తారని తెలిపారు. జీవనభృతిలో భాగంగా 2000రూపాయలు రుసుము చెల్లించి కెవైసి చేసుకున్న వారికీ ప్రతి నెల ట్రస్ట్ ద్వారా వారికీ 9నెలలు 1000 రూపాయలు నిత్యావసర సరుకులు పంపిణీ చేస్తారని, ఉద్యోగ భద్రతలో భాగంగా యువతీ, యువకులకు ట్రస్ట్ ద్వారా ట్రస్టో పని చేసుకునుటకు అవకాశం కలిపించబడునని తెలిపారు. మరిన్ని వివరాలకు 9398371025 ద్వారా జిల్లా కో ఆర్డినేటర్ కె.సరోజనకు, 9177170102 ద్వారా మండల కో ఆర్డినేటర్ ఇ. సతీష్ను సంప్రదించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు రొడ్డ రమేష్, మడిపెల్లి దేవేందర్, మంథని సారయ్య, మంథని వంశీ, పంగ యశోధ,కోలుగూరి దుర్గయ్య తదితరులున్నారు.

# నేడు పెద్దపల్లి జిల్లాలో మంత్రుల పర్యటన

**రామగుండం సీపీతో కలిసి ఏర్పాట్లను పర్యవేక్షించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష**



**పెద్దపల్లి ప్రతినిధి, జులై 18 (నినాదం):** పెద్దపల్లి జిల్లా ఓదెల, కాల్వ శ్రీరాంపూర్ మండలాల్లో శుక్రవారం ఐదుగురు మంత్రులు పర్యటించనున్నారు. ఈ మేరకు గురువారం ఓదెల మండలంలోని కొలనూరు, కాల్వ శ్రీరాంపూర్, పెద్దరాతుపల్లిలో ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, రామగుండం సీపీ శ్రీనివాస్, డీసీపీ చేతన తో కలిసి పరిశీలించారు. రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు, ఐటీ,పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుదిళ్ళ శ్రీధర్ బాబు, బీసీ సంక్షేమ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, రెవెన్యూ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి లతో కూడిన మంత్రుల బృందం పర్యటించనున్న సందర్భంగా అవసరమైన ఏర్పాట్లలో అధికార యంత్రాంగం నిమగ్నమైంది. ఉదయం హెలికాప్టర్ ద్వారా మంత్రుల బృందం పెద్దపల్లి లోని ఓదెల మండలం కొల నూరు గ్రామానికి చేరుకుంటారని కలెక్టర్ తెలిపారు. ఓదెల- కొలనూరు మధ్య నిర్మించిన రోడ్డును, కొలనురు గ్రామంలో నిర్మించిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని మంత్రుల బృందం ప్రారంభిస్తుందని తెలిపారు.అనంతరం కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని పెద్దరాతుపల్లి గ్రామంలో నిర్మించతల పెట్టిన ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ పనులకు మంత్రుల బృందం శంకుస్థాపన చేస్తుందనిన్నారు. రెడ్డి గార్డెన్స్ లో ఆయిల్ పామ్ రైతులతో మంత్రుల బృందం భేటి అవుతారని తెలిపారు. అనంతరం రైతు భరోసా సమావేశానికి హాజరయ్యేందుకు కరీంనగర్ వెలుతారని పేర్కొన్నారు. జిల్లాలో మంత్రుల బృందం పర్యటన నేపథ్యంలో పటిష్ట ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులకు సూచించారు.

**మంత్రుల పర్యటనకు బందోబస్తు...** ఓదెల, కాల్వ శ్రీరాంపూర్ మండలాల పరిధిలోని కొలనూర్, పెద్దరాత్ పల్లి, కాల్వ శ్రీరాంపూర్ ప్రాంతాలో 'రాష్ట్ర మంత్రుల పర్యటనకు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు రామగుండం పోలీస్ కమిషనర్ ఎం. శ్రీనివాస్ తెలిపారు. మంత్రులు పర్యటించే ప్రాంతాల్లో పోలీసు అధికారులతో బందోబస్తు ఏర్పాట్లపై సమీక్షించారు. అధికారులకు హెలిప్యాడ్, పబ్లిక్ మీటింగ్, ప్రారంభోత్సవాల వద్ద పోలీసు ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ముఖ్య అతిథులు వెళ్లే మార్గంలో ట్రాఫిక్ ఇబ్బంది కలగకుండా అధికారులకు భద్రతాపరమైన అదేశాలు జారీ చేశామని శ్రీనివాస్ తెలిపారు.

# రైతు సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

## సీఎం చిత్రపటానికి పాలాభిషేకం చేసిన కాంగ్రెస్ నేతలు



**జమ్మికుంట, జులై 18 (నినాదం న్యూస్):** రైతు సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ లక్ష్యమని రైతు రుణమాఫీ తో రైతుల కళ్ళల్లో ఆనందం కనిపిస్తుందని ఇచ్చిన మాట ప్రకారం రైతు రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాన్ని ఇది ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని ఇల్లంతకుంట దేవస్థానం మాజీ చైర్మన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దేశిని కోటి అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా రైతు రుణమాఫీ సందర్భంగా రైతు వేదికల వద్ద సంబరాలు జరుపుకున్నారు. మండలంలోని తనుగుల గ్రామంలో గల రైతు వేదిక వద్ద కాంగ్రెస్ నేతలు సీఎం చిత్రపటానికి పాలాభిషేకం చేసి సంబరాలు చేశారు. ఈ సందర్భంగా దేశిని కోటి మాట్లాడుతూ, మాట ఇస్తే మడమ తిప్పని ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని ఆయన అన్నారు. తెలంగాణ ఇస్తానని సోనియాగాంధీ తెలంగాణ ఇచ్చిందని రాహుల్ గాంధీ వరంగల్ సభలో రైతు డిక్లరేషన్ చేసి రైతులకు రుణమాఫీ చేయడం హర్షించదగ్గ విషయమని ఆయన అన్నారు. పార్లమెంట్ ఎన్నికలకు ముందు సీఎం రేవంత్ రెడ్డి ఆగస్టు 15 లోపల రైతు రుణమాఫీ చేస్తానని చెప్పి ఆగస్టు 15 కు ముందే రైతు రుణమాఫీ చేయడం ఇది కాంగ్రెస్ పార్టీ విజయమని ఆయన అన్నారు. రైతు లేనిదే రాజ్యం లేదని దేశానికి వెన్నెముక లాంటి రైతు సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట మున్సిపల్ కౌన్సిలర్ బొంగోని వీరన్న గౌడ్ కాంగ్రెస్ నాయకులు పర్లపల్లి నాగరాజు అంబాల రజినీకాంత్ తదితరులు పాల్గొన్నారు

## విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి: సీఐ రఘువీర్ రెడ్డి

**తుంగతుర్తి, జులై18(నినాదం న్యూస్):** మత్తు పదార్థాలైన గంజాయి, కోకాయిన్ హెరాయిన్ లాంటి మత్తు పదార్థాల వల్ల కలిగే నష్టాలపై సిఐ రఘువీర్ రెడ్డి గురువారం మండల పరిధిలోని మోడల్ స్కూల్ లో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని గంజాయి లాంటి మత్తు పదార్థాలకు అలవాటు పడి జీవితాన్ని నాశనం చేసుకోవద్దని సూచించారు. కష్టపడి చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించి తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకురావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ కుంట రమేష్ ఏఎస్ఐ వెంకట రాములు హెడ్ కానిస్టేబుల్ వలికి వెంకన్న ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## రైతు రుణమాఫీ చారిత్రాత్మకం



**గరిదేపల్లి జులై 18(నినాదం):** కాంగ్రెస్ ప్రభుత్వం రైతు రుణమాఫీ చేయడంతో రైతు వేదికల వద్ద రైతుల సంబరాలు అంబరాలంటాయి. సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం కేంద్రంలోని రైతు వేదికలో రాష్ట్ర ముఖ్యమంత్రి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. గురువారం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రుణమాఫీ చేయడంతో రైతులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎంతో సంతోషంగా ఉందని రైతు వేదిక వద్ద సంబరాలు జరు పుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏఓ ప్రీతం కుమార్,ఎమ్మార్వో బండ కవిత, మండల స్పెషల్ ఆఫీసర్ శ్యాంసుందర్,కరెంట్ ఏఈ నగేష్, పిఎసిఎస్ చైర్మన్ వీరం రెడ్డి శంబిరెడ్డి,కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు త్రిపుర అంజన్ రెడ్డి, మండల పార్టీ ఉపాధ్యక్షులు పరమేష్, ఏఈఓ లు గోపి, సంధ్య, నసిన, త్రివేణి, రైతులు మహిళా రైతులు తదితరులు పాల్గొన్నారు.

# మాట ప్రకారం రైతు రుణమాఫీ చేయడంతో కాంగ్రెస్ శ్రేణుల సంబరాలు

**కనీవినీ ఎరుగని రీతిలో ఒకే విడుతలో రెండు లక్షల రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీదే - మానకొండూర్ ఎంఎల్ఏ డా కవ్వం పల్లి సత్యనారాయణ**



**కరీంనగర్, జులై 18(నినాదం న్యూస్):** రైతు రుణమాఫీ నిధుల విడుదల కార్యక్రమంలో పాల్గొన్న మానకొండూర్ ఎమ్మెల్యే డా.కవ్వంపల్లి సత్యనారాయణ కరీంనగర్ పార్లమెంట్ కాంటెస్ట్ ఎంపీ వెలిచాల రాజేందర్ రావు మానకొండూర్ నియోజకవర్గం మానకొండూరు మండల కేంద్రంలోని రైతు వేదికలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించిన రైతు రుణమాఫీ నిధుల విడుదల కార్యక్రమంలో రైతులతో కలిసి మానకొండూరు ఎమ్మెల్యే డా.కవ్వంపల్లి సత్యనారాయణ పాల్గొన్నారు. అంతకుముందు సదాశివపల్లి చౌరస్తా నుండి మానకొండూరు రైతు వేదిక వరకు కాంగ్రెస్ శ్రేణులతో కలిసి బైక్ ర్యాలీ నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం రైతు రుణమాఫీ చేయడంతో కాంగ్రెస్ శ్రేణులు టపాసులు కాల్చి మిఠాయిలు పంచి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా.కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాట ప్రకారం రెండు లక్షల రుణమాఫీ చేస్తున్న తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి కరీంనగర్ జిల్లా రైతుల పక్షాన ధన్యవాదాలు తెలియజేస్తున్నాను దేశంలో ఏ రాష్ట్ర చేయని విధంగా కనీవినీ ఎరుగని రీతిలో ఒకే విడుతలో రెండు లక్షల రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీదే 2022 మే 6న వరంగల్ రైతు డిక్లరేషన్ లో రాహుల్ గాంధీ గారు ఇచ్చిన మాట ప్రకారం రైతు రుణమాఫీ చేసి మాట నిలబెట్టుకున్న ఘనత కాంగ్రెస్ పార్టీదే,ఈరోజు చేసిన లక్షలోపు రైతు రుణమాఫీ ద్వారా కరీంనగర్ జిల్లాలో 37, 745 రైతులు మానకొండూరు నియోజకవర్గంలో 15,447 మంది రైతులు రుణమాఫీ లబ్ధి పొందారు.పదేళ్ళ అధికారంలో ఉండి కేసీఆర్ గారు 28 వేల కోట్లు రైతు రుణమాఫీ చేయలేకపోయారు కానీ ఈరోజు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఒకే విడతలో 31 వేల కోట్లకు పైగా రుణమాఫీ చేస్తుంది. కాంగ్రెస్ పార్టీ చేస్తున్న రైతు రుణమాఫీ విషయానికి గ్రామ గ్రామాన ప్రతి రైతుకు చేరే విధంగా కాంగ్రెస్ శ్రేణులు తెలియ జేయాలన్నారు.

# భారీ స్థాయిలో నిషేధిత గుట్కా, పాన్ మసాలా పట్టివేత



**మిర్యాలగూడ, జులై 18(నినాదం న్యూస్)** భారీ స్థాయిలో ప్రమాదకరమైన గుట్కా, పాన్ మసాలా స్వాధీనం చేసుకున్నామని దానికి సంబంధించిన ఇద్దరిని అరెస్ట్ చేసి కోర్టుకు హాజరు పర్చి రిమాండ్ చేశామని డిఎస్పీ కె. రాజశేఖర్ రాజు తెలిపారు. గురువారం రాత్రి స్థానిక డిఎస్పీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. మిర్యాలగూడ పట్టణానికి చెందిన గోపాలపు రాజు, ఆకుతోట నరసింహా వద్ద నుంచి రూ. 11,14,010/- విలువ కలిగిన గుట్కా, పాన్ మసాలాలు స్వాధీనం చేసుకొన్నమని తెలిపారు. ప్రమాదకరమైన నిషేధిత గుట్కా, పాన్ మసాలా ల పై ఉక్కుపాదం మోపాలన్న రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలతో.. జిల్లా యస్.పి ఆదేశాల మేరకు ఈ నెల 16 న వన్ టౌన్ పోలీసులు పెద్ద బజార్ లోని రెండు షాపులలో జరిగిన దాడిలో ఓం ట్రేడర్స్ షాపు నందు సుమారు రూ. 3,46,370/- విలువ గల, ఓం సాయి ట్రేడర్స్ లో 7,67,640 విలువ గల నిషేధిత గుట్కా, పొగాకు సంబంధిత నిషేధిత ఉత్పత్తులు స్వాధీన పరుచుకున్నట్లు తెలిపారు. వీరి వద్ద నుంచి గతంలో 15 లక్షల విలువగల గుట్కా ప్యాకెట్లు స్వాధీనం చేసుకున్నామని చెప్పారు. తరచూ గుట్కా ప్యాకెట్లు విక్రయించి కేసుల్లో ఇరుక్కున్న వారిని కోర్టులో రిమాండ్ చేస్తామని తెలిపారు. అవసరమైతే పీడీ యాక్ట్ నమోదు చేస్తామని హెచ్చరించారు. కేసును చేదించిన సిఐ సుధాకర్ ఎస్ఐ శ్రీను నాయక్ రవికుమార్ హెడ్ కానిస్టేబుల్ వి రాధాకృష్ణ, పోలీస్ కానిస్టేబుల్ శ్రీను, ఎస్ వెంకటేశ్వర్లు, పి నాగరాజు, మహిళా కానిస్టేబుల్ ఎస్. మీనా లను ఆయన అభినందించారు.

## ఊరూరా రుణమాఫీ పండుగ

**- మాట తప్పని కాంగ్రెస్ ప్రభుత్వం**

**- గ్రామాల్లో రైతుల సందడి వాతావరణం**

**తుంగతుర్తి,జులై18(నినాదం న్యూస్):** కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలన్నీ ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ నేడు రైతు రుణమాఫీ కూడా చెప్పినట్టే రుణమాఫీ సంబంధిత నిధులు విడుదల చేయడంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. గ్రామాల్లో రైతులు సంబురాలు చేసుకుంటున్నారు. సిఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ప్రజా ప్రభుత్వం పై పూర్తిగా నమ్మకం కలిగిందని చెప్పుకుంటున్నారు.

**రుణమాఫీ కాంగ్రెస్ ప్రభుత్వ పుణ్యమే :రైతు తరాల నాగరాజు**

రుణమాఫీ అవుతుందో లేదో అని సంవత్సరాలుగా ఎదురు చూస్తున్నామని నాగారం మండలం నర్సింహుల గూడెం గ్రామానికి చెందిన రైతు తరాల నాగరాజు అన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం రైతులకు రుణమాఫీ చేస్తాం అని మాటతప్పింది. కానీ ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం రుణమాఫీ చేయడం చాలా సంతోషకరంగా ఉంది. ఏండ్లుగా ఎదురు చూస్తున్న మా కల నెరవేరింది. రైతుల బాధలను అర్థం చేసుకొని రైతుల గురించి ఆలోచన చేసి రుణమాఫీ చేసిన కాంగ్రెస్ సర్కారుకు రుణపడి ఉంటాం.

## ఘనంగా మాజీ మంత్రి గుంటకండ్ల జగదీష్ రెడ్డి జన్మదిన వేడుకలు




**సూర్యాపేట జిల్లా ప్రతినిధి జులై 17 (నినాదం న్యూస్)** మాజీ మంత్రి సూర్యాపేట శాసన సభ్యుడు గుంటకండ్ల జగదీశ్ రెడ్డి జన్మదిన వేడుకలను గురువారం జిల్లా కేంద్రంలోని క్యాంపు కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు ఈ వేడుకలకు ముఖ్యఅతిథిగా తుంగతుర్తి మాజీ శాసనసభ్యుడు గాదరి కిషోర్ కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉమ్మడి నల్లగొండ జిల్లాను అభివృద్ధి పథంలో ముందుకు నడిపించి జిల్లాలో తిరుగులేని నాయకుడిగా హ్యాట్రిక్ విజయం సాధించారని గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్రంలో నిరుద్యోగులు ధర్నా చేస్తుంటే కాంగ్రెస్ ప్రభుత్వం నిమ్మకు నీరెత్తిన చందంగా మారిందని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి రోజులు దగ్గర పడ్డాయని , ప్రజలు టీఆర్ఎస్ ప్రభుత్వాన్ని మరోమారు ఆదరిస్తారని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వానివి 420 హామీలని పథకాలను అమలు చేయకుండా ఎన్నికల కోడ్ అంటూ కాలయాపన చేసిందని విమర్శించారు. ఇప్పటికే ప్రజలలో తిరుగుబాటు మొదలైందని కేసీఆర్ నాయకత్వాన్ని తెలంగాణ రాష్ట్ర ప్రజలు కోరుకుంటున్నారని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 17 సార్లు ఢిల్లీకి వెళ్ళాడని ఏ ఒక్కరోజు కూడా హైదరాబాద్ దాటి వెళ్లలేదని దీనిని బట్టి చూస్తే ఢిల్లీ పాలన తెలంగాణ రాష్ట్రంలో మొదలైందని అన్నారు. అనంతరం నాయకులు అభిమానుల నడుమ భారీ కేకును కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యుడు బడుగుల లింగయ్య యాదవ్ మున్సిపల్ చైర్ పర్సన్ పేరు మాళ్ళ అన్నపూర్ణ, మున్సిపల్ వైస్ చైర్మన్ పుట్ట కిషోర్ , సీనియర్ నాయకులు గండూరి ప్రకాష్, నెమ్మాది వెంకటేశ్వర్లు ,ఉప్పల ఆనంద్ కౌన్సిలర్లు ఇతరులు పాల్గొన్నారు.